## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:206 | శుక్రవారం ఫిబ్రవరి 20, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

- మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక
- భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ

2లో



## నెవిటేర్ ఎఫెక్ట్.. విమాన సర్వీసులకు అంతరాయం



2లో

దిల్లీ, ముంబయి సహా దేశవ్యాప్తంగా ఉన్న పలు ఎయిర్‌పోర్టుల్లో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దాంతో వందలమంది ప్రయాణికులు ఇబ్బందికి గురయ్యారు.

## ఉప్పాడ మత్స్యకారుల అభ్యున్నతికి ప్రణాళిక సిద్ధం: పవన్ కల్యాణ్



పిఠాపురం: ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. "గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం" అని ఆయన అన్నారు.వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక – ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.



# ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్వించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

2లో..

## వైకాపా సభ్యులు క్షమాపణ కోరి లెంపలేసుకోవాలి: అచ్చెన్నాయుడు



2లో

## హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి వైకాపా పరువు పోగొట్టుకుంది: బీఆర్ నాయుడు



2లో

# కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ



- ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు
- ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు

కృత్రిమ మేథకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్–2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా– ఇండియా వాజిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు.

2లో..

## హెరిటేజ్‌ను బద్నాం చేయడమే జగన్ పని

- పదేపదే అబద్దాలు చెప్పడం జగన్‌కు అలవాటు
- జగన్‌కున్న రోగాన్ని గూగుల్ కూడా చెప్పలేకపోతోంది
- మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత విమర్శలు



**అమరావతి,ఫిబ్రవరి19**

హెరిటేజ్ క్లీన్ చిట్‌లో ఉన్న సంస్థ అని, ఆ సంస్థలో ఏదో జరిగిపోతోందని ప్రజలను జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చెప్పిన అబద్దాన్ని పదే పదే మూడు గంటలపాటు చెప్పినందుకు జగన్‌కు గిన్నిస్ రికార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థపై బురద చల్లడమే పనిగా కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని అన్నారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ సంస్థ కొన్ని ఉత్పత్తులు కొనుగోలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకు నెయ్యి సరఫరా చేయలేదని స్పష్టం చేశారు.

2లో..

# బీటీ రహదారి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ



2లో

లేపాక్షి: శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం మానేపల్లి–గౌరిగానిపల్లి బీటీ రహదారి నిర్మాణ పనులకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ భూమిపూజ చేశారు. రూ.2.60 కోట్ల వ్యయంతో ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పులమతి చెరువులో హంద్రీనీవా జలాలకు జలహారతి ఇచ్చారు.

అనంతరం కొత్తపల్లి నుంచి నాగేపల్లి రహదారికి భూమిపూజ చేశారు.

# సమగ్ర భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,





జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 19, 2026:

సమగ్ర భూ సర్వే పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని తాండూరు మండలం రాంపూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న సమగ్ర భూ సర్వే ప్రక్రియను రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి సర్వే ప్రక్రియ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు సహకరించాలని తెలిపారు. సర్వే పనులను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి, మండల తహసిల్దార్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ డివిజన్ లో ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు.



జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20

కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు బాలాజీ నగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ పగడాల శిరీష బాబూరావు ఆధ్వర్యంలో చిత్తారమ్మ ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. పాతూరి గోపి ఆధ్వర్యంలో శివానంద రీహాబిలిటేషన్ సెంటర్ లో పండ్లు పంపిణీ చేశారు. బాలాజీ నగర్ లో మాజీ కార్పొరేటర్ శిరీష్ , కో ఆర్డినేటర్ సతీష్ అరోరా చేతుల మీదుగా యశ్వంత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, ప్రగతి నగర్ లో ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

మొదటిపేజీ తరువాయి

సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# అప్పుల లెక్కలోనూ బాబు అసత్యాల ప్రచారం

మొదటిపేజీ తరువాయి

**నాహయాంలో రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లు**

**రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పుడు ప్రచారం**

**వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపాటు**



అప్పుల లెక్కల్లో కూడా చంద్రబాబు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపడ్డారు. 2014 కల్లా అప్పులు రూ.లక్షా 47 వేల 717 కోట్లని.. బాబు దిగిపోయే నాటికి రూ.3లక్షల 90 వేల 247 కోట్ల అప్పులు చేశారని మాజీ సీఎం జగన్ అన్నారు. తాము దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లని.. కానీ.. రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ఇలా తప్పుడు ప్రచారాలు చేయవచ్చా అని ప్రశ్నించారు. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ.. 50 ఏళ్లకే పెన్షన్ అని మరొక హామీ ఇచ్చారని.. రాష్ట్రంలో 50 నుంచి 59

ఏళ్ల లోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 20 లక్షల మంది ఉన్నారన్నారు.. ఈ మూడు బ్జడెట్లలో మూడు ప్రధాన హామీలకు అతీగతీ లేదన్నారు.. సూపర్ ఎ÷-లాప్ అయిన సినిమా చూపించి సూపర్ హిట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు.. ప్రతీ నెల పబ్లిక్ మీటింగ్ పెట్టి ప్రతీ మీటింగ్‌కి 25 వేల పెన్షన్లు కట్ చేస్తున్నారు.. 2024 మార్చి నాటికి రాష్ట్రంలో పెన్షన్లు 66,34,372.. ఈనెల చంద్రబాబు ఇచ్చిన పెన్షన్లు 60, 96,108.. ఐదు లక్షలకు పైగా పెన్షన్లు కట్ చేశారు.. ఈనెల ఇచ్చిన మొత్తం 2,632 కోట్లు.. ఏడాదికి కావాల్సింది 31,584 కోట్లు.. ఈ ఏడాది బ్జడెట్ పెన్షన్ కోసం చేస్తున్న ఖర్చు 27, 719 కోట్లు.. ఈ డబ్బు మొత్తం 53, 50, 115 పెన్షన్లకు మాత్రమే సరిపోతుంది.. మరి మిగతావాళ్ళవి ఏం చేస్తారు.. దాదాపు ఏడు లక్షల పెన్షన్లకు కేటాయింపులు ఎలా చేస్తారు.. తల్లికి వందనం పేరిట మరో మోసం.. రాష్ట్రంలో జఆఎ÷ూఇ డేటా ప్రకారం మా హయాంలో బడికి పోయే పిల్లలు 87, 41,885 పిల్లలు.. ఒక్కొక్కరికీ 15 వేల చొప్పున ఇస్తే 13, 112 కోట్లు ఖర్చు అవుతుంది.. ఇప్పటివరకు ఇచ్చింది కేవలం 8,456 కోట్లు.. దాదాపు 20 లక్షల మంది పిల్లలకు ఎగగొట్టారు.. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడకు అయినా వెళ్లవచ్చు అని చెప్పారు.. ఏపీఎస్ఆర్టీసీలో 16 రకాల సర్వీసులు ఉంటే 5 సర్వీసులకు పరిమితం చేశారు.. ఉచిత గ్యాస్ అని మరో మోసం.. రాష్ట్రంలో మొత్తం గ్యాస్ కనెక్షన్స్ 1.59 కోట్లు.. ఒక్కొక్కరికి మూడు సిలిండర్లు ఇస్తామన్నారు.. ఏడాదికి మొత్తం నాలుగు వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా బ్జడెట్‌లో కేటాయించింది 2600 కోట్లు.. గ్యాస్‌లో కూడా బాకీ పెట్టారు.. వ్యవసాయ రంగానికి అన్నదాత సుఖీభవ అన్నారు.. మా హయాంలో చెప్పిన దాని కన్నా పెంచి ఇచ్చాం.. కేంద్రం ఇచ్చేది కాకుండా మేము 20 వేలు ఇస్తామని చెప్పారు.. 10,717 కోట్లు ఏడాదికి రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి ఇవ్వాలి.. మొత్తం రెండేళ్లకు ఒక్కొక్కరికీ 40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 10 వేలు ఇచ్చారు.. చాలా మందికి పథకం ఎగరగొట్టారు.. వ్యవసాయ మంత్రి 6300 కోట్లు ఇచ్చామని అబద్దాలు చెప్తున్నారు.. 21 వేలు ఇవ్వాల్సి ఉంటే నాలుగు వేల కోట్లు ఇచ్చారు.. వరుసగా మూడవ బడ్జెట్ లో కూడా కౌలు రైతుకు సున్నా.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక 17 సార్లు విపత్తులు సంభవించాయి.. చంద్రబాబు పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ పథకం అందుబాటులో లేకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.. వైసీపీ హయంలో క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లించడం వల్ల 54.55 లక్షల మంది రైతులకు జరిగిన మేలు 7802 కోట్లు.. గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.. ఏ పంటకు ధర లేకపోయినా ప్రభుత్వం చేసింది శూన్యం.. మా హయంలో 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి తెచ్చాం.. ప్రతీ పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాం..'అని మాజీ సీఎం జగన్ అన్నారు.

## హెరిటేజ్‌ను బద్నాం చేయడమే జగన్ పని

మొదటిపేజీ తరువాయి

జగన్‌తో సహవాసం చేసే సరికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు నెయ్యికి, చీజ్‌కు తేడా తెలియకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ' హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవమని ఆయనకూ తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలు బయటపెడుతున్నాం. 3 గంటల ప్రెస్‌మీట్ పెట్టి కల్తీ జరిగిందని చెప్పిన వ్యక్తి.. బాబాయ్ హత్యపై ఎందుకు నోరెత్తలేదు. నెయ్యి కల్తీపై చర్చకు సిద్ధమని ఎందుకు చెప్పలేకపోతున్నారు. ఈ వ్యవహారంపై మాట్లాడలేకే.. సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తీసుకొచ్చారు. వీక్షకుల దృష్టిని ఆకర్షించేందుకే జగన్ మాట్లాడుతారు తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలూ ఉండవని, ఆయన చెప్పేది వాస్తవం కాదని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న రోగం ఏంటో గూగుల్ కూడా చెప్పలేకపోతోందని హోంమంత్రి అనిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైఎస్ జగన్ ఒరిజినల్ హ్యాబిట్యుయల్ క్రిమినల్ అని అన్నారు. చెప్పిన అబద్దాన్ని పదే పదే 3 గంటలు ప్రెస్ మీట్‌లో చెప్పినందుకు గిన్నిస్ రికార్డు కూడా ఇవ్వొచ్చంటూ ఎద్దేవా చేశారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకూ నెయ్యి సరఫరా చేయలేదు. జగన్‌తో సావాసం చేసేసరికి బొత్సకు.. నెయ్యికి, చీజ్‌కు తేడా తెలీకుండా పోయింది. హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవాలని బొత్సకు తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలూ బయటపెడుతున్నాం అన్నారు. కల్తీపై చర్చకు సిద్ధమని జగన్ ఎందుకు చెప్పలేకపోతున్నాడు. లడ్డూ కల్తీపై మాట్లాడలేకే సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెచ్చాడు. కల్తీ లడ్డూ పైనా.. హెరిటేజ్ నిరాధార ఆరోపణలపైనా అసెంబ్లీలో చర్చించటానికి మేం సిద్ధం. వైసీపీ తాలూకు చైర్మన్ కౌన్సిల్‌లో ఉండి, చర్చకు అవకాశం ఇవ్వట్లేదని జగన్ అనటం హాస్యాస్పదం. వ్యూవర్‌షిప్ అటెన్షన్ కోసం జగన్ మాట్లాడతారే తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలు ఉండవు. చెప్పేది వాస్తవం కాదు' అని అన్నారు.

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేల్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేధ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను ంఎ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది.కృత్రమ మేథ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దు తున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు. వేగంగా దూసుకుపోతున్న టెక్నాలజి ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ సంకల్పం అని ఆయన అన్నారు. ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్ ల ఏర్పాటు, ప్రతిభావంతులతో కూడిన స్కిల్ ఫోర్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు త్వరలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో అత్యంత ప్రాధాన్యతనిస్తాం అని వెల్లడించారు.

# మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

మొదటిపేజీ తరువాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేథను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## వైకాపా సభ్యులు క్షమాపణ కోరి లెంపలేసుకోవాలి: అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: శాసన మండలిలో వైకాపా సభ్యులు క్షమాపణలు చెప్పాకే కల్తీ లడ్డూ వ్యవహారంపై తాము చర్చిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఆ పార్టీ ఎమ్మెల్సీలు క్షమాపణలు కోరి లెంపలేసుకుంటేనే వారికి తిరుమల పేరెత్తే అర్హత ఉంటుందన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

లడ్డూలో కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి అంగీకరించారని..వారిద్దరితో పాటు సిట్, వివిధ ల్యాబ్స్ కూడా కల్తీని ధ్రువీకరించాయని అచ్చెన్నాయుడు అన్నారు. గత 3 రోజులుగా మండలిలో వైకాపా వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని మండిపడ్డారు. లడ్డూలో కల్తీ జరగలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీలు సభలో అనడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ చీజ్ కొనుగోలు చేస్తే.. దానితో తిరుమల లడ్డూకు సంబంధం ఏంటని అచ్చెన్నాయుడు నిలదీశారు. చీజ్ ప్యాకెట్, నెయ్యి ప్యాకెట్‌కూ తేడా తెలియని స్థితిలో వైకాపా ఉందని ఉందని ఎద్దేవా చేశారు. కల్తీ బురదలో కూరుకుపోయి ఎలా బయటకు రావాలో తెలియని దుస్థితిలో ఆ పార్టీ ఉందన్నారు.

సీఎం చంద్రబాబు వేంకటేశ్వర స్వామి భక్తుడనే విషయం అందరికీ తెలుసని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అలిపిరి ఘటనలో ఆయన ప్రాణాలు నిలబెట్టింది వేంకటేశ్వర స్వామేననే నమ్మకం చంద్రబాబుదని చెప్పారు. అలాంటి స్వామికి అపకీర్తి తెచ్చే పనిని ఆయన ఎప్పుడూ చేయరన్నారు. జగన్ మానస పుత్రిక అమూల్ కూడా ఇందాపూర్ నుంచి కొన్ని కొనుగోళ్లు చేసిందన్నారు. హెరిటేజ్‌తో ఇందాపూర్ డైరెక్టర్లకు ఎక్కడైనా సంబంధం ఉందా అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. అలాంటి ఆధారం ఒక్కటైనా వైకాపా చూపించగలదా అని సవాల్ విసిరారు.

## హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి వైకాపా పరువు పోగొట్టుకుంది: బీఆర్ నాయుడు

మొదటిపేజీ తరువాయి

తిరుమల: కల్తీ నెయ్యి కేసులో పీకల్లోతు కూరుకుపోయిన వైకాపా నేతలు.. హెరిటేజ్‌పై ఆరోపణలు చేయడం దుర్మార్గమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సంస్థ ఎప్పుడూ తితిదేకు నెయ్యి సరఫరా చేయలేదని.. ఇది నిప్పులాంటి నిజమని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు."ప్రత్యక్షంగా, పరోక్షంగా నెయ్యి సరఫరాలో హెరిటేజ్ పాత్ర లేదు. అబద్ధాన్ని పదే పదే చెబితే నిజమవుతుందనుకోవడం మీ భ్రమ. మండలిలో ప్రతిపక్ష నేతగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న బొత్స సత్యనారాయణ అన్ని విషయాలు తెలుసుకుని మాట్లాడాలి. హెరిటేజ్ చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి అని చెప్పి పరువు పోగొట్టుకున్నారు. జగన్ చెప్పినట్లు ఆడకుండా మాట్లాడే ముందు విజ్ఞతతో వ్యవహరించండి. నెయ్యి ధరలపైనా వైకాపా నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఓపెన్ టెండర్లలో పారదర్శకంగా వీటిని నిర్ణయించాం. మా పాలకవర్గం రాగానే మొదటగా మేం స్వామి వారి అన్న ప్రసాదాల నాణ్యతలో రాజీపడకూడదని నిర్ణయించుకున్నాం. తక్కువ ధరలకు సరకులు కొని స్వామి వారికి నాణ్యత లేని నైవేద్యాలు, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడమేంటి?ఈ విషయంలో మేం రాజీపడే ప్రసక్తే లేదు. నెయ్యి ఒక్కటే కాదు అన్ని రకాల పదార్థాల్లోనూ నాణ్యతా ప్రమాణాలు పెంచాం. స్వామివారికి సమర్పించే వాటిలో డబ్బు ఎంత ఖర్చు అవుతుందని లెక్కలు వేసుకోం. ఇదంతా ఆయన సొమ్మే. దేవదేవుని సొమ్ముని నైవేద్యాలకు, అన్న ప్రసాదాలకు వాడే అంశంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడేది లేదు" అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## నెవిటేర్ ఎఫెక్ట్.. విమాన సర్వీసులకు అంతరాయం

మొదటిపేజీ తరువాయి



నెవిటేర్ వ్యవస్థలో 45 నిమిషాల పాటు సాంకేతిక లోపం తలెత్తడంతో ఈ పరిస్థితి నెలకొంది. దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం ఉదయం 6.45 గంటల సమయంలో ఈ సాంకేతిక సమస్య తలెత్తింది. బుకింగ్, చెక్‌ఇన్ కోసం ఎయిర్‌లైన్ సంస్థలు ఉపయోగించే నెవిటేర్ వ్యవస్థలో ఈ సమస్యను గుర్తించారు. గంటలోపే దానిని పరిష్కరించారు. అయితే ఈ సమయంలో సిబ్బంది బుకింగ్, చెక్‌ఇన్‌లను మాన్యువల్‌గా నిర్వహించాల్సి వచ్చింది. దాంతో రద్దీ భారీగా పెరిగింది. ముంబయిలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. దాంతో ఇండిగో, ఆకాశ ఎయిర్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులపై ప్రభావం పడింది.

రిజర్వేషన్లు, చెక్‌ఇన్, బోర్డింగ్ కోసం కీలకమైన ఎయిర్‌లైన్ టెక్నాలజీని నెవిటేర్ అందిస్తోంది. అది విఫలమైతే.. ప్యాసింజర్ వివరాలను ప్రాసెస్ చేయడంలో అంతరాయం ఏర్పడుతుంది. ఇది రద్దీకి దారితీస్తుంది. కాగా.. గత నవంబర్‌లో దిల్లీలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య కారణంగా 800కు పైగా విమానాలు ఆలస్యమైన సంగతి తెలిసిందే. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే దిల్లీ విమానాశ్రయం రోజుకు 1500 విమాన సర్వీసుల్ని నిర్వహిస్తోంది. ముంబయి విమానాశ్రయం నిర్వహించే సర్వీసుల సంఖ్య 1000.

# మద్యం సిండికేట్ దారులకు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ హెచ్చరిక...

- కోట్లు మీకు రోగాలు మాకా..?
- ఖబర్దార్ సిండికేట్ దారులారా...



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెంకోటి మాట్లాడుతూ, భద్రాచలంలో సీ ట్యాక్సీ కట్టాల్సిందే సి అంటే సిండికేట్ సి వ్యక్తి చెప్పిందే సిండికేట్ వేదం . అధికారులు ఆయన కనుసన్నల్లో ఉంటూ, మద్యం పాలసీకి విరుద్ధంగా, అక్రమంగా ఒక చీకటి మద్యం సామ్రాజ్యం నిర్వహిస్తున్న సి దందా. భద్రాచలంలో ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నియోజకవర్గంలో పెట్రేకి పోతున్న బెల్టు మద్యం షాపు సిండికేట్ దార్ల దందా మూడు పూలు ఆరుకాయలుగా విరజల్లుతున్నాయి.

భద్రాచలం అంటేనే ఆదివాసి ప్రాంతం దేవాలయములు, టూరిస్ట్ లు గుర్తొస్తాయి. ఇట్లాంటి ప్రాంతంలో కొంతమంది బడే వ్యాపారస్తులు గిరిజనేతరులు అయిన సి దారులు ఇతరులు మాకు స్థానిక ప్రజా ప్రతినిధి అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆయన మాకు దోస్తు క్లాస్మెంటూ, అని చెప్పుకుంటూ,

గుడి,బడి గ్రామాలు తేడా లేకుండా బహిరంగ ప్రదేశాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి పేద ప్రజల ప్రాణాలకు హాని కలిగిస్తూ, వారి యొక్క కుటుంబాల్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తూ వారి యొక్క ప్రాణాలను బలి తీసుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు.

వీటిపై పర్యవేక్షణ చేయాల్సిన ఎక్సైంజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ప్రోత్బలంతో లంచాల మత్తులో ఉండి కొన్ని సంవత్సరాలుగా కొన్ని పోస్టులు తిష్ట వేసుకొని ఉద్యోగాలు నిర్వహిస్తూ ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి కిరాణా షాపు ఒక బెల్ట్ షాపు నియోజకవర్గంలో మారిందంటే అతిశయోక్తి కాదు అనీ తెలిపారు. వీటి పై వెంటనే సంబంధిత అధికారులు స్పందించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది . అదే విధంగా కలిసి వచ్చే అన్ని ఆదివాసి సంఘాలు,బావ స్వరూప్యం ఉన్న వ్యక్తులతో వచ్చే సోమవారం రోజున భద్రాచలం ఐటిడిఏ పిఓ కు, ఆర్ డి ఓ కు, స్థానిక ఎమ్మెల్యే కు, ఎక్సేంజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ కు లేఖ ఇచ్చి తదుపరి కార్యాచరణ మహిళ సంఘాలతో ఆదివాసి సంఘాలతో కలిసి పోరాటాలు బెల్ట్ షాపులపై ఉంటాయని ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలం కోటి తెలిపారు.

# రాయన్న పేటకు రహదారి మోక్షం కల్పించాలి .

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేసిన
- ఆదివాసీలు..



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** అశ్వాపురం మండల పరిధి మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆదివాసి గిరిజన గ్రామం రాయన్నపేటకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం నాడు ఆదివాసీలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారికి ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ రాయన్నపేట ఆదివాసి గ్రామానికి సంబంధించి మణుగూరు రైల్వే స్టేషన్ నుండి కాలిబాట ఉన్నదని వాహనాల రాకపోకులకు చాలా ఇబ్బంది అవుతోందని వర్షాకాలంలో వీరి కష్టాలు చెప్పనలవి కాదన్నారు నడక కూడా ఇబ్బంది అవుతొందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి చొరవతో రహదారి నిర్మాణానికి ఐటీడీఏ భద్రాచలం వారు ముప్పయి లక్షలు నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు చేసి సంవత్సరం పైగా దాటిందని రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని మరలా ఎమ్మెల్యే గారు భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ గారితో మాట్లాడి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు అదేవిధంగా గ్రామానికి విద్యుత్ సౌకర్యం త్రాగునీటి వసతి కల్పించాలని కూడా రానున్న వేసవి నేపథ్యంలో ఇతర ఆదివాసి గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని ముందస్తు చర్యలు చేపట్టాలని అలాగే రహదారి విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గారిని కోరినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఏనిక బాలకృష్ణ, రాయన్నపేట గ్రామ పెద్దలు గుండి భీమా, కుంజా రమేష్,కుంజా కుమార్, పవన్, కిషోర్, దేవేందర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రింగ్ రోడ్ సెంటర్లో రూ 90 లక్షలతో సిసి రోడ్ నిర్మాణాన్ని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే మున్సిపాలిటీ చైర్ పర్సన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు



**జనసముద్రంన్యూస్.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ పాల్గొని 84 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రింగ్ రోడ్డులో రూ. 66 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.

## 84 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. మొత్తం 84 మంది అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సంయుక్తంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న ఈ పథకాలు వేలాది కుటుంబాలకు ఆశాకిరణంగా మారాయని అన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మాట్లాడుతూ అశ్వారావుపేటలో సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.


రూ. 66 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రింగ్ రోడ్డు వద్ద రూ. 66 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

- వేడుకలలో సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు





**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 19 (జనసముద్రం)** ఆరేల ఆరాధ్య దైవంగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి, దామెర, ఆరేపల్లి, సూరారం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామాల నుండి ర్యాలీలు, కోలాటాలు, నగర సంకీర్తనలతో ఉత్సాహభరితంగా కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద భవానీమాత జెండాను ఆవిష్కరించి, అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ తంత్రాల్లో ఆరితేరి, చిన్న వయస్సులోనే చత్రపతిగా అవతరించి దేశాన్ని సమర్థంగా పాలించిన మహానుభావుడని కొనియాడారు. పేద ప్రజల పరిరక్షణకు, స్వరాజ్య స్థాపనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ ఒక్క ఆరె కులస్తులకే కాకుండా దేశ ప్రజలందరికీ ఆరాధ్య దైవమని తెలిపారు. శివాజీ విగ్రహ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసి అనారోగ్యంతో మరణించిన బుస్సారి వీరన్న, సోలంక రాజేశ్వరరావు సేవలను స్మరించుకుంటూ నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుడితాడి రాజు, రాష్ట్ర కార్యదర్శి మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుక్కినే సంతాజీ, హింగే శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు హింగే భాస్కర్, సుక్కిన సుధాకర్ రావు, నాయకులు బూర్గుల రామారావు, అంబిరి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, కడారి రాజు, స్థానిక సర్పంచ్ మునిగడప లావణ్య శేషు, చింతలపల్లి సర్పంచ్ బొంకురి రజిత రవీందర్, నాయకులు ఎనకమూరి బిక్షపతి, అంబిర్ చంద్రరావు, లడే శంకర్రావు, రాజు, ఫిరోజ్, వరికల కృష్ణ, గొర్రె మహేందర్, అల్లకొండ రాజు, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారం తండాలో మద్యం నిషేధం



**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, ఫిబ్రవరి 19, మెదక్ జిల్లా:** చిన్న శంకరం పేట మండలం కామారం గిరిజన తండాలో గ్రామ సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ గ్రామసభ గురువారం నిర్వహించారు. గ్రామసభ పాలకవర్గం వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొనగా గ్రామంలో మద్యం నిషేధం చేపట్టాలని కోరుతూ గ్రామ పెద్దలు వార్డు సభ్యులు మద్య నిషేధంపై తీర్మానం చేశారు. ఈనెల 25 నుంచి గ్రామంలో మద్యం అమ్మ రాదని ఒకవేళ ఎవరైనా అమ్మితే రూ. 25 వేల రూపాయలు జరిమాన విధిస్తామని, పట్టించిన వారికి రూ. 500 రూపాయలు నగదు అందిస్తామని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ, గ్రామ కార్యదర్శి స్వర్ణలత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మూలవాగులో ఇసుక క్వారీని నిలిపివేయాలి



**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామ మూలవాగులో ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూలవాగులో అనుమతులు ఇచ్చి ఇసుకను విచ్చలవిడిగా తరలించడం వల్ల వాగు పక్కనే ఉన్న తమ వ్యవసాయ భూములు కోతకు గురవుతున్నాయని గ్రామానికి రక్షణగా ఉన్న గట్లు బలహీనపడి గండి పడే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ఇసుక తవ్వకాల వల్ల సమీపంలోని గృహాలు కూడా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు గతంలో ఈ సమస్యపై అప్పటి కలెక్టర్ ప్రస్తుత ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు అయినప్పటికీ ఇప్పటికీ ఇసుక తవ్వకాలు కొనసాగడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు బొల్లారం గ్రామ పరిధిలో ఇకపై ఎలాంటి ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వకూడదని తమ ఊరి మనుగడను కాపాడాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

# పట్టు పురుగుల పెంపకం పై మహిళా రైతులకు అవగాహనా కార్యక్రమం

**జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో**



**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 19 (జనసముద్రం)** ఎల్కతుర్తి మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా రైతులకు పట్టు పురుగుల పెంపకం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో, తక్కువ సమయంలో అధిక లాభాలు సాధించేందుకు రైతులు కొత్త మార్గాలను అనుసరించాలని, ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని కార్యక్రమంలో సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో డిఆర్డిఏ సెరికల్చర్ విభాగం సమన్వయంతో ఈ కార్యక్రమంనిర్వహించబడింది. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, దేవరుప్పుల మండలాలలో ప్రస్తుతం పట్టు పురుగుల పెంపకం చేస్తున్న మహిళా రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓమెన్ శ్రీను మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, బస్సులు వంటి పథకాలను మహిళలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టు పురుగుల పెంపకం ద్వారా కూడా మంచి ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జిల్లాలో సుమారు 200 ఎకరాలలో పట్టు సాగు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్డిఓ వెంకటేశ్వర్లు, డిపిఎం ఐబి దయాకర్, సెరికల్చర్ అధికారి వెంకన్న, సంజీవరెడ్డి, ఎల్కతుర్తి ఏపీఎం కవిత, సీసీలు హైమ, మమత తదితరులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన సుమారు 50 మంది మహిళా రైతులు హాజరయ్యారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం...



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ. 10 లక్షలను విరాళాన్ని అందజేశారు చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల,విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# పంచామృతాభిషేకాలతో ద్వారకా సాయి మహోత్సవం



**మల్కాజిగిరి, 19 ఫిబ్రవరి జనసముద్రం న్యూస్ :** మల్కాజ్‌గిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇంద్రా నెహ్రూ నగర్‌లో ద్వారకా సాయి విగ్రహ ప్రతిష్ఠకు 13 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుమ్మరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పంచామృతాభిషేకం, అష్టోత్తరాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు , బయమ్మ , సాంబరాజు, భాస్కర్ ,బలమణ , తదితరులు, పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**జనసముద్రం న్యూస్,చిన్న శంకరంపేట మండలం, ఫిబ్రవరి 19, మెదక్ జిల్లా:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ కమిటీ అధ్వర్యంలో చిత్రపటానికి పాలాభిషేకం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు



# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం.

- వృద్ధులకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి.
- సమయానికి ఆహార పదార్థాలు అందించాలి.
- ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి మెరుగైన సేవలందించటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి అన్నారు. గురువారం టోలిచౌకి అనురాగ్ కాలనీలో గల అనురాగ్ మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేధో దివ్యాంగుల శిక్షణా కేంద్రం అలాగే సీనియర్ సిటిజన్ల గృహాన్ని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు, దివ్యంగా పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, సమయానికి ఆహార పదార్థాలలో అందించాలని అలాగే మానవసేవే



మాధవసేవా అని ప్రతి ఒక్కరు సేవ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు . కేంద్రంలో సీనియర్ సిటిజన్లు, మేధో దివ్యాంగులతో పాటు అన్ని విభాగాల సిబ్బందితో ఆత్మీయంగా కలియ తిరిగి వారితో సంభాషించారు. దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమాన్ని అలాగే వృద్ధులు తయారు చేసిన వృత్తిపరమైన ఉత్పత్తులను ఆమె పరిశీలించి అభినందించారు. అలాగే సంస్థలోని సీనియర్ సిటిజన్లు , సిబ్బందితో కలిసిమెలిసి వారి సమస్యలు, అవసరాలను ఈ సందర్భంగా తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు , సీనియర్ సిటిజన్లతో కూడా మాట్లాడి, వారి యొక్క రోజువారి కార్యక్రమాలను, సంస్థ ద్వారా పొందుతున్న లబ్ధి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సంస్థలో మొత్తం 72 మంది మేధో వికలాంగులు ఉన్నారని, అందులో 20 మంది నివాస వసతి పొందుతున్నారని, అలాగే 30 మంది సీనియర్ సిటిజన్లు అక్కడ నివసిస్తున్నారని సిబ్బంది వివరించారు. మేధో దివ్యాంగుల కోసం దియా తయారీ, బుక్ బైండింగ్, ఫినాయిల్ తయారీ, కంప్యూటర్ , టైలరింగ్ వంటి వృత్తిపరమైన శిక్షణలను కల్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు యోగా, సంగీత తరగతులు , ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమం కోసం తగిన సిబ్బంది ఉన్నారని కూడా వివరించారు. తదుపరి వంటగది, భోజనశాల, యోగా హాల్, సంగీత శిక్షణ గది వంటి అన్ని సౌకర్యాలను పరిశీలించి, సంస్థ నిర్వహణ తీరుపై సంతోషం వ్యక్తం చేసి నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, తహసిల్దార్ అనిత రెడ్డి, సంస్థ అధ్యక్షులు ఠాగూర్, కార్యదర్శి టి మాధవుడు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ, “స్వరాజ్యం” అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారు.

- హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ మహారాజ్...
- కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్....

చత్రపతి శివాజీ మహారాజ్, “స్వరాజ్యం” అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారని , హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ అని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ కొనియాడారు. కరీంనగర్ పట్టణం పద్మనగర్ లో శివాజీ యువ సమితి ఆధ్వర్యంలో గురువారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

సామాన్య కుటుంబానికి చెందిన శివాజీ ఒక మహా సామ్రాజ్యానికి చత్రపతిగా ఎదిగిన తీరు భారతదేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. శివాజీ వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది వేసింది ఆయన తల్లి జిజియా భాయి అని, వారి వంశపారంపర్య వీరత్వం కూడా శివాజీలో ఆత్మగౌరవ జ్వాలను రగిల్చిందన్నారు. ఆ క్రమంలోనే యుద్ధ తంత్రాలు, సైనిక వ్యూహరచన ,



పరిపాలనా దక్షతను శివాజీ పుణికిపుచ్చుకున్నారని తెలిపారు.

దుర్భేద్యమైన కోటల నిర్మాణం, గెరిల్లా యుద్ధ తంత్రాలతో శత్రువుల గుండెల్లో నిద్రపోయిన శివాజీ, “స్వరాజ్యం” అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారన్నారు. 1674లో జరిగిన రాజ్యాభిషేకంతో మరాఠా సామ్రాజ్యం సుస్థిరమైందన్నారు. భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ శివాజీ అని అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక వ్యక్తి గెలుపు కాదు, భారతీయ ఆత్మగౌరవ విజయానికి ప్రతీకగా నిలిచారన్నారు. “శౌర్యం కేవలం ఖడ్గంలో ఉండదు.. అది పాటించే విలువల్లో ఉంటుంది. నాయకత్వం అధికారంతో రాదు.. అది మన ఆత్మగౌరవం నుండి పుడుతుంది.”

స్వేచ్ఛ స్వాతంత్రాల పట్ల, స్వరాజ్ పాలన పట్ల శివాజీ చూపిన మార్గం తర్వాతకాలంలోజాతీయస్థాయిలో స్ఫూర్తిని నింపిందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, ధర్మం, కరుణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలన్నారు.

ప్రోగ్రామ్ అనంతరం మేయర్ కొలగని శ్రీనివాస్ , మాజీ డిప్యూటీ మేయర్ సునీల్ రావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గుంజేటి శివ, శివాజీయువ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, హరికాంత్ ,ఆదిత్య కిరణ్, అన్వేష్ ,మనీ బిజెపి నాయకులు ప్రమోద్ రావు సత్తిరెడ్డి, కొమరన్న ,అనిల్ సదానందం, శివరాం లుక్క విజయ్, రాజు ,వెల్దండి మురళి సుధాకర్ ,వెంకటాద్రి ,సుభాష్, హరి దాస్ కుమార్ ,నరసయ్య మధుసూదన్, పరుశురాం, రాజేశం, ప్రవీణ్, విష్ణు ,మహేష్ నరేష్, ధీరజ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి లో కరీంనగర్ 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమరయ్య చేరిక

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి సమక్షంలో బీజేపీలో చేరిన కరీంనగర్ 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమరయ్య ను గురువారం కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన రామ్ చందర్ రావు రామ్ చందర్ రావు గారిని సన్మానించిన కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లు

బిజెపిలో చేరికల సందర్భంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ్ చందర్ రావు

తెలంగాణ రాజకీయ చరిత్రలో మొట్ట మొదటిసారిగా సొంతగా కరీంనగర్ లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా కేంద్ర మంత్రి స్థానిక ఎంపీ బండి సంజయ్ గారిని అభినందిస్తున్నాన ని బండి సంజయ్ గారితో పాటు మేయర్ పీఠం కైవసం చేసుకునేందుకు కృషి చేసిన సునీల్ రావు గారిని ఎన్నికల ఇన్చార్జి మనోహర్ రెడ్డి గారిని మిగిత సభ్యులకు ప్రతిఒక్కరికి పేరుపేరునా అభినందనలు, శుభాకాంక్షలు. అన్నారు ఈరోజు బీజేపీలో చేరిన ఇండిపెండెంట్ కార్పొరేటర్ విద్యావేత్త కొమురయ్య గారిని పార్టీలోకి సాధారంగా ఆహ్వానిస్తూ వారికి శుభాకాంక్షలు, అభినందనలు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి ఆదరణ



పెరుగుతుందని మొన్న జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం దీనికి సంకేతం రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది మేధావులు బిజెపిలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు రోజు నాతో మాట్లాడుతున్నారు త్వరలో బిజెపిలో చేరేందుకు సిద్ధమవుతున్నారు .

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు చిట్ చాట్ లతో పబ్బం గడుపుతు పరిపాలన గాలికి వదిలేసార ని అన్నారు ఈ రోజు తెలంగాణలో విద్యావ్యవస్థను భ్రష్టపట్టించారు స్వయంగా ముఖ్యమంత్రి విద్యాశాఖను చూస్తున్న ఎలాంటి మార్పు లేదు గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ల పేరుతో విద్యావ్యవస్థను బ్రష్టు పట్టిస్తే రేవంత్ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటూ డ్రామాలు ఆడుతూ విద్య వ్యవస్థను గాలికి వదిలేసింద ని ఎలక్షన్స్ రాగానే హామీలిచ్చి ప్రజల్ని మోసం చేస్తుంది రేవంత్ ప్రభుత్వం .ఉద్యోగుల సంఘం నేతలు మొన్ననే నాతో మాట్లాడడం జరిగింది రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక గత రెండేళ్లుగా 60 మందికి పైగా చనిపోయారని ఉద్యోగల సంఘం ఆవేదన వ్యక్తశీ చేసిందని చెప్పారు ఫీజు రియంబర్స్మెంట్, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఎందుకు ఇవ్వడం లేదో రాష్ట్రప్రభుత్వం సమాధానం చెప్పాలని గత ప్రభుత్వం ఎలాంటి తప్పులు చేసిందో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పులు చేస్తూ విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్ట పట్టిస్తున్నారు. విద్యా వ్యవస్థను నీరుగార్చడం అంటే తెలంగాణ పిల్లలు విద్యార్థుల భవిష్యత్తును తెలంగాణ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే అని కరీంనగర్ తెలంగాణ గుండెకాయ లాంటిది. ఉద్యమాల గడ్డ. అలాంటి ఉద్యమాల గడ్డపై మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమంటే భవిష్యత్ తెలంగాణ బిజెపిదే అని అర్థం చేసుకోవాలని తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు

## జగన్.. ఉపాధి హామీ పథకంపై నోరు విప్పరెందుకు?: వైఎస్ షర్మిల

వినుకొండ: పేదల జీవితాల్లో ఎన్నో మార్పులు తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి ప్రధాని నరేంద్రమోదీ తీరని అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. గురువారం వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎంతో మంది పేదల కడుపు నింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని రూపుమాపుతుంటే జగన్ నోరు విప్పకపోవడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ పథకం వచ్చాక గ్రామాల్లో కరవు, కాటకాలు, వలసలు,




ఆకలిచావులు తప్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. పేదల కడుపు నింపే ఉపాధిపై బీజేపీ కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని చూస్తున్నారని, కొత్త చట్టం తెచ్చి గ్రామాల్లో ఉపాధి లేకుండా చేశారని విమర్శించారు. వీబీజీరామ్ పథకాన్ని తీసుకువచ్చి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపారన్నారు.

## లక్షెట్టిపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

### దొంత అంజలి నర్సయ్య

### బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం

జనసముద్రంన్యూస్ లక్షెట్టిపేట:ఫిబ్రవరి 19 :



ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారంతో లక్షెట్టిపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ ఛైర్పర్సన్ దొంత అంజలి నర్సయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్పర్సన్ తో పాటు పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. అనంతరం ఎన్నికైన కౌన్సిల్ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురునానక్ ఫంక్షన్ హాల్లో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పట్టణంలో పేరుకు పోయిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ పాలకవర్గం గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా, నిష్పక్ష పాతంగా పాలన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు చెల్ల నాగభూషణం, వైస్ ఛైర్పర్సన్ మోత్కూరి రాజేశ్వరి, వెంకటస్వామి గౌడ్, పూర్ణచందర్ రావు, పింగళి రమేష్, ఆరిఫ్, బిరుదుల సత్యనారాయణ, గోప సుజాత, చిన్న రమేష్, తోట సువర్ణ, రమేష్, శెనిగరపు చిన్నయ్య, బోడ రాజు, పెండెం పద్మ, రాజు, సూరం చంద్రమౌళి, బొప్పు సుమన్, రాందేని వెంకటేష్, నలిమేల రాజు, బియ్యల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 18 వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య గారిని హుజూర్నగర్ బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవి

మున్సిపాలిటీ 18 వ వార్డు నుండి గెలుపొందిన జక్కుల మల్లయ్య కౌన్సిలర్ మల్లమ్మగారిని హుజూర్నగర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో హుజూర్నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెనగాని యాదగిరి గారు, ఏ జి పి బానోతు సురేష్ నాయక్ గారు, వట్టికూటి అంజయ్య గారు,



ఆర్.వి రమణా రెడ్డి గారు, కుక్కడపు నరసింహరావు గారు, చక్రాల వెంకటేశ్వర్లు గారు, షేక్ సైదా హుస్సేన్ గారు,చెన్నగాని మహేష్ గారు, బానోతు శ్రీను నాయక్ గారు, శివ కృష్ణ గారు, జక్కుల నవీన్-హేమలత గారు,జక్కుల నరేందర్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా యసంజయ్ కుమార్ గారు.





జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఫిబ్రవరి 19)

ఈ కార్యక్రమంలో

సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనంద్ రెడ్డి ఉప సర్పంచ్ దుమల సుమన్ ఎంపీడీవో రమాదేవి ఎమ్మార్వో వరందన్ ఎజూశీ రవి బాబు ఖవ రాజమల్లయ్య సీనియర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం మండల జిల్లా ఫోరమ్ అధ్యక్షులు కట్ట రాజేందర్ బొలిశెట్టి గంగారెడ్డి మాజీ సర్పంచ్ తిరుపతి,వార్డు సభ్యులు విజయ్ స్వరూప రాజేందర్ రాజీ రెడ్డి విజయ సర్పంచులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొలిమికుంటలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండలంలో కొలిమికుంట గ్రామములో ఛత్రపతి శివాజీ జయంతిని పునస్కరించుకొని కొలిమికుంట గ్రామంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేసి చత్రపతి శివాజీ గారికి గల నివాళులు అర్పించడం జరిగింది ఇందులో మాచర్ల శశి కుమార్ మల్యాల మధు బత్తిని శ్రీను నెల్లి అనిల్ మల్యాల నగేష్ మల్యాల లక్ష్మణ్ మల్యాల రమేష్ చుక్కల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మిరాకిల్ షూట్‌లో ఎంటర్ కానున్న హెబ్బా పటేల్



టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిరాకిల్'.'సత్య గ్యాంగ్', 'రౌటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. సైదా ఫ్యామిలీ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ 'మిరాకిల్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.




# విశ్వక్‌సేన్ డైరెక్షన్‌లో కల్ట్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టాడు. విశ్వక్ స్వీయ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'కల్ట్' . 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాల తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ఎంతో ఉత్కంఠభరితంగా, సాహసోపేత మైన కథాంశంతో ఉండబోతుందని తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా ద్వారా ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి కాలపు యువతను ఆకట్టుకునేలా ఒక కొత్త తరహా కథను విశ్వక్ సేన్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు మరియు ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ సంభాషణలు రాస్తుండటం విశేషం. సందీప్ కాకర్ల మరియు కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్, జపనీస్ మరియు స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు.



# హృతిక్‌ను చూసి భయపడి.. మాజీ ప్రియుడి గురించి చెప్పిన మృణాల్

హృతిక్‌తో సినిమా చేసే సమయంలో తన మాజీ ప్రియుడు భయపడినట్లు నటి మృణాల్ తెలిపారు. కెరీర్ ప్రారంభంలో చేసిన 'సూపర్ 30' షూటింగ్ రోజులను ఆమె గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తన బాయ్‌ఫ్రెండ్ ఎదుర్కొన్న అభద్రతా భావం గురించి ఆమె పంచుకున్నారు."నేను ఆ సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు తను చాలా ఆందోళనకు గురయ్యాడు. బాలీవుడ్‌లో అగ్ర హీరో సరసన నేను నటిస్తున్నాని.. తనని ఎక్కడ విడిచిపెడతానోనని తనను తాను నిరూపించుకోవాలని ప్రయత్నించాడు. జిమ్‌కు వెళ్లి కండలు పెంచాడు. 20 కిలోలు తగ్గాడు. కానీ, కొన్ని రోజులకు మొత్తం వదిలేసి మళ్లీ బరువు పెరిగాడు. అతడి వింత ప్రవర్తనకు నేను ఆశ్చర్యపోయాను. 'ఎందుకిలా చేస్తున్నావు' అంటే.. భయంతో సమాధానమిచ్చాడు. 'నీ చుట్టూ ఉండే సినీ తారలతో పోటీపడాలనుకున్నా. వాళ్లలా నేనూ మారాలని ప్రయత్నించా. కానీ, నావల్ల కాలేదు. అందుకే జిమ్ మానేశా' అని సమాధానమిచ్చాడు. నేను ఎంత నిజాయతీగా ఉన్నా ఆ బంధం నిలవలేదు" అని మృణాల్ తెలిపారు. అందం, ఫిటినెస్ విషయాల్లో ఇతరులతో పోల్చుకోవడం వల్ల ఎంత ఒత్తిడికి గురవుతారో అతడిని చూశాకే తెలిసిందని ఆమె అన్నారు.ఇటీవల కూడా ఆమె తన మాజీ బాయ్‌ఫ్రెండ్ గురించి చెప్పిన విషయం తెలిసిందే. తాను యాక్టింగ్ చేయడం అతడికి నచ్చలేదని అందుకే బ్రేకప్ చెప్పినట్లు వెల్లడించారు. అలాంటివాళ్లతో కొనసాగడం కూడా కష్టమేనని అందుకే తాము విడిపోయినట్లు చెప్పారు.




# కేరళ స్టోరీ-2కు 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ

మనోజ్ బాజ్‌పేయి చిత్రం 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన తరుణంలో మరో వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీనివల్ల 14 ఏళ్లు పైబడిన వారు ఈ సినిమాను వీక్షించే అవకాశం లభించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నిర్ణయంపై చిత్ర నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా స్పందిస్తూ, సెన్సార్ బోర్డు తమ కథలోని నిజాయితీని నమ్మిందని, బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. మత మార్పిడి వంటి సున్నితమైన అంశాలతో రూపొందిన ఈ చిత్రంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు. ఇది రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్న 'విద్వేషపూరిత ప్రోపగాండా' అని ఆయన అభివర్ణించారు. కేరళలోని లౌకిక సంప్రదాయాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి సినిమాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే నిర్మాత విపుల్ షా మాత్రం, ఈ సినిమా యువతులకు మరియు కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినదని అందుకే సెన్సార్ బోర్డు సానుకూలంగా స్పందించిందని అభిప్రాయపడ్డారు. కామఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో ఉల్కా గుప్త, అదితి భాటియా మరియు ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను విపుల్ షా నిర్మించాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# హీరోగా ఎంట్రీ ఇస్తున్న రామమచరణ్ మేనేజర్ కొడుకు



టాలీవుడ్ నుంచి హీరోల వారసులే కాకుండా, వారి వెన్నంటి ఉండే సన్నిహితుల కుటుంబాల నుంచి కూడా కొత్త టాలెంట్ వస్తుంటుంది. తాజాగా రామ్ చరణ్ డేట్స్, ఇతర సినిమా వ్యవహారాలను దశాబ్ద కాలంగా చూసుకుంటున్న ఆయన మేనేజర్ ప్రవీణ్ కుమారుడు దృషిక్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. దృషిక్ చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తితో లండన్‌లోని ఒక ప్రముఖ యాక్టింగ్ స్కూల్‌లో శిక్షణ పొందినట్లు తెలుస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ఇప్పుడు ఒక క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా వెండితెరకు పరిచయం కాబోతున్నారు. బ్లాక్‌బస్టర్ హిట్ సిరీస్ అయిన 'మ్యాడ్' ఫ్రాంచైజీలో రాబోతున్న 'మ్యాడ్ 3' చిత్రంలో దృషిక్ ఒక హీరోగా ఎంపికైనట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌లో దృషిక్‌కి అవకాశం రావడం విశేషం. రామ్ చరణ్‌కు అత్యంత సన్నిహితుడైన ప్రవీణ్ కుమారుడు కావడంతో, ఈ కుర్రాడికి మెగా ఫ్యామిలీ మద్దతు కూడా ఉండవచ్చని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటనతో పాటు డ్యాన్స్, ఫిట్‌నెస్‌లో కూడా దృషిక్ ఇప్పటికే మంచి పట్టు సాధించినట్లు సమాచారం.

## అజాగ్రత్తప్రాణ హాని క్రింది సూచనలు పాటించండి కొయ్యూరు పోలీస్ శాఖ




**జిల్లా ఇంచార్జి,జనసముద్రం న్యూస్ పీబ్రవరితేది 19**

కొయ్యూరు మండలం అల్లూరి జిల్లాలో, కొయ్యూరు ఎస్.ఐ సిబ్బందితో కలిసి చింతలపూడి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు

**గ్రామస్తులకు క్రింది అంశాలపై అవగాహన కల్పించబడింది:**

రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం మరియు డ్రైవింగ్ లైసెన్స్ యొక్క ప్రాముఖ్యత

సైబర్ నేరాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,

మహిళలపై హత్య నేరాలు చట్టపరమైన రక్షణలు

గంజాయి అక్రమ రవాణా మరియు దాని దుష్పరిణామాలు, నాటు సారా తయారీ, రవాణా మరియు వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు

గ్రామ ప్రజలు చట్ట విరుద్ధ కార్యకలాపాలపై పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరడమైనది. సమాజ భద్రత కోసం పోలీసులకు సహకరించాలని సూచించడమైనది.

## నిజాయితీ చాటుకున్న పత్రికా ప్రతినిధి 'పెన్ షాట్' ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ రాజేష్ గన్నవరం గాంధీబొమ్మ సెంటర్ వద్ద దొరికిన పర్సు బాధితుడికి అందజేత



**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్**

విలువల కన్నా డబ్బే ప్రధానం అనుకునే రోజుల్లో ఒక పత్రికా ప్రతినిధి తన నిజాయితీని చాటుకుని ఆదర్శంగా నిలిచాడు. గన్నవరం స్థానిక గాంధీబొమ్మ సెంటర్ సమీపంలో కాళ్ల కుమార్ తేజ అనే వ్యక్తి తన పర్సును పోగొట్టుకున్నాడు. ఆ పర్సులో సుమారు కొంత నగదుతో పాటు అత్యంత కీలకమైన ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ , క్రెడిట్ డెబిట్ కార్డులు ఇతర ముఖ్యమైన పత్రాలు ఉన్నాయి.అదే మార్గంలో వెళ్తున్న పత్రికా ప్రతినిధి పెన్ షాట్ రాజేష్ కు ఆ పర్సు లభ్యమైంది. పర్సును తెరిచి చూడగా అందులో ఉన్న ఐడెంటిటీ కార్డుల ద్వారా అది కుమార్ తేజకు చెందినదిగా గుర్తించాడు. వెంటనే సమయస్ఫూర్తితో వ్యవహరించి, పర్సులోని వివరాల ఆధారంగా బాధితుడి ఆచూకీ కనుగొని పర్స్ సదరు వ్యక్తికి అందించాడు. స్థానికులు రాజేష్ ను అభినందించారు.

## చింతలపూడి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుగా కంభం.రమేష్ బాధ్యతలు స్వీకరించారు.



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి 19**

చింతలపూడి ఎమ్మెల్యే సొంగ. రోషన్ కుమార్ సూచనల మేరకు ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు బాధ్యతలను అప్పగించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ ఆర్ విజయలక్ష్మి, ఆర్ ఎం ఓ డాక్టర్ సందీప్, డాక్టర్ రసూల్, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గుమ్మిశెట్టి. భారతి,కూటమి నేతలు చీదరాల.మధుబాబు, తాటి.అప్పారావు, కొత్తపల్లి. విజయ్ కుమారి, టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అప్పన్న దొర, మాజీ చింతలపూడి సర్పంచ్ చిట్లూరి.ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి శ్రీనివాసులు కుఅశ్రునయనాలతో నివాళి




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి19:**

తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్టమండల సీనియర్ నాయకులు,మనందరిఆత్మీయులు మామిడి శ్రీనివాసులు భౌతికంగా మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేడా విజయ శేఖర్ రెడ్డి తెలిపారు

గురువారం ఆయన పెద్దకర్మ సందర్భంగా.. మేడా విజయ శేఖర్ రెడ్డి హాజరై, శ్రీనివాసులు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలనుగుర్తుచేసుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ఎదురైన ఈ కష్ట సమయంలో మేమంతా తోడుంటామని విజయ శేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

ఈ విషాద కార్యక్రమంలో పాల్గొన్న వారుకొమ్మర నరసయ్య (మాజీ స్టేట్ డైరెక్టర్) మమ్మిళ ఈశ్వరయ్య గదే శివకుమార్ పల్లుకూరి దత్తాత్రేయ ధనుంజయ్ నాయుడు శ్రీనివాసులు ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుడిని ప్రార్థించారు.

## పరీక్షల పట్ల విద్యార్థులకు మార్గదర్శకాలు, సూచనలు - ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి 2 డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 19 :**

ఒంటిమిట్ట మండల పరిధిలోని చింతరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఒంటిమిట్ట మండల విద్యాశాఖఅధికారి2డాక్టర్వల్లూరుబ్రహ్మయ్య గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల చేపట్టవలసిన మార్గదర్శకాలను, సూచనలను అందజేశారు.

ప్రతి ఒక్కరు నిర్భయంగా, ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని, ఒత్తిడికి లోనైనట్లయితే గుర్తున్న విషయాల్లో కూడా మర్చిపోయా అవకాశాలు ఉన్నాయని వారికి తెలిపారు. మంటపం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంటకాల రుచి చూశారు. ప్రభుత్వం వారు అందిస్తున్న మెనూ ప్రకారంమధ్యాహ్నభోజనాన్ని ప్రతి ఒక్కరు స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామచంద్రారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19**

గురువారం రోజు సాయంత్రం రాయచోటి నియోజకవర్గం, రామాపురం మండలం, చిట్లూరు గ్రామం, పాలన్నగారిపల్లెలో నివాసం ఉంటున్న వెలగలపల్లి రామచంద్రారెడ్డి స్వర్గస్తులైన విషయం తెలుసుకునిఆయన భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ...ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి మరియు మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## 24 గంటల్లో అనంతబాబును ఎమ్మెల్సీ నుంచి తప్పించండి! వైఎస్ జగన్ కు సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య అల్టిమేటం

**విజయవాడ : జనసముద్రం ప్రతినిధి సురేష్**

డ్రైవర్ సుబ్రహ్మణ్యంను కిరాతకంగా హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేసిన కేసులో సిట్ దర్యాప్తు సంస్థ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గ ను ఎ2 నిందితురాలిగా చేర్చి అనుబంధ అభియోగ పత్రం ఇచ్చినందున 24 గంటల్లో అనంతబాబును ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అల్టిమేటం ఇచ్చారు.

గురువారం ఆయన గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. గత ఐదేళ్ళ వైకాపా పాలనలో కనీవినీ ఎరుగని రీతిలో దళితులపై జరిగిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు జరిగాయని, తెలుగు గడ్డపై దళిత యువకుడి డోర్ డెలివరీతో నూరు పాపాలు పూర్తయ్యాయని చెప్పారు. ఎందుకు ఓడారో ఇప్పటికీ అర్థం కాని వైకాపా నాయకులు



డోర్ డెలివరీ సంఘటనను మరిచిపోయి మాట్లాడుతున్నారని, ప్రజల్ని మభ్య పెట్టేందుకు ఈవిఎంల మోసం కథలను బంట్రోతులతో బుర్ర కథలుగా ప్రచారం చేస్తున్నారన్నారు. డోర్ డెలివరీ కి ప్రజా కోర్టులో శిక్ష కారణంగానే వైకాపాకు 11 సీట్లు వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం ఎమ్మెల్సీ అనంత బాబును కాపాడేందుకు దర్యాప్తును తప్పు దోవ పట్టించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో సిట్ అధికారులు కేసు లోతుగా దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఇప్పటికీ నిందితులు న్యాయ స్థానాలను అడ్డు పెట్టుకొని ముందస్తు బెయిల్ పొందే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

జగన్ మీడియాలో ఏ పేజీ వెతికినా డ్రైవర్ సుబ్రహ్మణ్యం పేరు కానీ, డాక్టర్ సుధాకర్ పేరు కానీ కనిపించిందని, జగన్ తన నాలుగు గదుల ప్రెస్ మీట్లలో కూడా పేర్లు ప్రస్థావించరని ధ్వజమెత్తారు. దళితుల మేనమామను నేనే అని చెప్పుకునే జగన్ ను రాష్ట్రంలోని దళితులంతా కంసమామగా గుర్తించారని విమర్శించారు. బూతులు మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు కాపు టైగర్ అయితే,దళితుడిని డోర్ డెలివరీ చేసిన అనంతబాబు మాన్ ఈటర్ కాదా? అని ప్రశ్నించారు. అనంతబాబుపై పార్టీ పరమైన చర్యలు తీసుకొని దళితులపట్లచిత్తశుద్ధినినిరూపించుకోవాలనిబాలకోటయ్యఅభిప్రాయపడ్డారు. విలేకరుల సమావేశంలో అమరావతి బహుజన జెఏసి నాయకులు మామిడి సత్యం, దళిత నాయకులు పేరం భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నలుమూలలనుండి వచ్చిన భక్తులతో కిక్కిరిసిన శ్రీ అనంతపురం గంగమ్మ జాతర

**- భక్తుల సేవలో విశ్వవిందు పరిషత్**

**-అభినందించిన ఎస్సై శోభ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19**

ఏడాదికి ఒకసారి జరిగే గంగమ్మ దేవత జాతరకు, లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో అశేష భక్తజన సందోహంతో జాతర ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. బుధవారం ప్రారంభమైన గంగమ్మ దేవత జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దారులన్నీ జాతర వైపే కదిలాయి. దీంతో ఒక్కసారిగా గంగమ్మ దేవత జాతర జన జాతర గ మారింది. వివిధ రకాల పుష్పాలతో



ప్రత్యేక అలంకరణలో శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ దర్శనమిచ్చిన అనంతపురం గంగమ్మ దేవత ను భక్తులు కరుణించి కాపాడు అమ్మ అంటూ మొక్కుకున్నారు.

18,19 తేదీలలో ఈశ్వవిందు పరిషత్ సేవా కార్యక్రమంలో రాయచోటి విభాగంలో 32 మంది సభ్యులు షిఫ్ట్ వారి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో వచ్చిన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ అందజేశారు.

సేవా కార్యక్రమంలో వృద్ధులకు, పిల్లలకు,పెద్దలకు సహాయసహకారంతో అందరినీ పలకరించుకుంటూ అభినందించుతూ క్యూ లైన్ లో ఉన్న భక్తులందరికీ శక్తి మేరకు సేవలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శోభ సోడా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులచే హెల్మెట్లు కొనుగోలు సీఐ పి.బాల సురేష్ బాబు, ఎస్సై వి.చంద్రశేఖర్

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 19,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్ లో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను కొనుగోళ్లు చేస్తుఇన్న అధికారులు.

పోలీసుశాఖఉన్నతాధికారులు ద్విచక్ర వాహనదారుల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలను సత్ఫలితాలను ఇస్తున్నాయని ఎస్సై వి.చంద్రశేఖర్ పేర్కొన్నారు.

గురువారం సీఐ పి బాల సురేష్ బాబు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించామని ఇందులో హెల్మెట్లు లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించమన్నారు. స్టేషన్ వద్దకు పిలిపించి వారి చేత 18 హెల్మెట్లు కొనుగోలు చేయించమన్నారు. ఇప్పటివరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలలో వంద మందికి పైగా



వాహనదారులకు హెల్మెట్లు కొనుగోలు చేయించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ ఇకపై నిరంతరం నిర్వహిస్తామని అన్నారు.

## రెవ ఫా ఈ జీవరత్నం ఆధ్వర్యంలో తపస్సు కాల దీక్షల ప్రారంభం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ద్వారకాతిరుమల మండలం**

గ్రామం రాళ్లకుంట విచారణ లో ఆర్ సి యం చర్చ్ నందు రెవ ఫాదర్ ఈ జీవరత్నం ఆధ్వర్యంలో తపస్సు కాల 40 రోజులు దీక్షలు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఫాదర్ జీవరత్నం దైవ ప్రజలను ఉదేశించి మాట్లాడుతు బైబిల్ లో 40 రోజుల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.ప్రజలు ఆధ్యాత్మిక భావాలు,భక్తి బావాలు అలవర్చుకోవాలని ప్రతి వ్యక్తి జీవితం లో క్రొత్త మార్పు లు రావాలని తెలియజేసారు.అలాగే దీక్ష పాటించే దీక్షపరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ శాఖాహారం తీసుకుంటూ, నేలపై నిద్రించడం ప్రతి రోజు దివ్యపూజ లో



పాల్గొనటం రోజు కి ఒక్క దానధర్మాలు చేయడం. పుణ్యక్షేత్రాలు రచించడం విచారణ గురువులకు సహాయపడుతూ జపమాల సిలువ మార్గం, కుటుంబ ప్రార్థనద్వారాఆధ్యాత్మికభావాలుపెంపొందించుకోవాలని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో సెంట్ గ్జివిర్ గుడన్యూస్ సిస్టర్స్,ఉపదేసులుదొరసానిపాడు,వెంకట కృష్ణపురం, కోడిగూడెం,పోతేపల్లి మద్దులగూడెం,సాయన్న పాలెం గ్రామాల విశ్వాసులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనలు ప్రారంభం కొయ్యలగూడెం పెద్ద మసీదులో రంజాన్ ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం.

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 19,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న మసీదులలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ప్రత్యేక ప్రార్థనలు గురువారం నుంచి చేపట్టారు.

కొయ్యలగూడెం, బయ్యన్నగూడెం, వేదాంతపురం, రామానుజపురం, ఎర్రం పేట మరియు రాజవరం గ్రామాల్లో మసీదులో వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.రంజాన్ నెల ప్రారంభం నేపథ్యంలో



మసీదులలో ఇమామ్ లు ప్రవక్త బోధనలు ఖురాన్ అంశాలను బోధించారు. ఈ నెల రోజుల పాటు సాగే ఉపవాస దీక్షలు (రోజా), క్రమశిక్షణతో కూడిన ప్రార్థనలు గురించి రంజాన్ మాసం యొక్క ప్రత్యేకతలను ప్రతిబింబించే కొన్ని ముఖ్య అంశాలు గురించి తెలిపారు.

సహర్ ,ఇఫ్తార్ లను తెలిపారు.సూర్యోదయానికి ముందేతీసుకునే 'సహర్' ఆహారం, సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే 'ఇఫ్తార్' వేడుకలు గ్రామాలలోనిసామూహికఐక్యతనుచాటుతాయన్నారు.

తరావీ నమాజ్: సాధారణ ప్రార్థనలతో పాటు రాత్రి వేళల్లో చేసే ప్రత్యేక తరావీ నమాజ్ ఈ మాసంలో అత్యంత కీలకంఅన్నారు. దానగుణం (జకాత్) గురించి తెలిపారు.

## క్రీస్తు విశ్వాసుల తపస్సు కాల దీక్షలు ప్రారంభం గవరవరం లూథరన్ చర్చి వద్ద సామూహిక తపస్సు కాలా దీక్షలను స్వీకరించిన క్రీస్తు విశ్వాసులు.

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 19,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, గవరవరం గ్రామంలో తపస్సు కాల దీక్షలు మండల వ్యాప్తంగా యేసు విశ్వాసులు ప్రారంభించారు. చర్చిల వద్ద పాస్టర్ల ఆధ్వర్యంలో దీక్షలు స్వీకరించిన విశ్వాసులు సామూహిక ప్రార్థనలు అనంతరం శాంతి ర్యాలీలు నిర్వహించారు. గవరవరం విచారణ ప్రధాన దేవాలయం లో విభూది తపస్సు కాల దీక్షను విచారణ కర్తలు గురుశ్రీ దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సహాయక గురువులు గురుశ్రీ వినయ్ కుమార్ తపస్సు కాల దీక్షల గురించి బోధించారు, ఈ సందర్భంగా ప్రార్థనలు క్రీస్తు గీతాలాపనలు చేశారు, అంకాలగూడెం, కన్నాపురం, కొయ్యలగూడెం, వేదంతపురం, బయ్యనగూడెం గ్రామాలలో తపస్సు కాల దీక్షలను వందలాదిమంది క్రీస్తు విశ్వాసులు స్వీకరించారు. ఆక్సీలియం సిస్టర్స్ మరియు ఉపాదేసులు సింగ్ , కిరణ్ సాగర్ , అనిల్ బాబు , భరత్ , ఏసుదాస్ మరియు సంఘపెద్దలు విశ్వాసులు, పాల్గొన్నారు.



## శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కొత్త బిల్డింగ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి రెడ్డి, మరియు ముక్కా సాయి విశాల్ రెడ్డి



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం కొత్త కోడూరు కామిశెట్టి నగర్‌లోని శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కొత్త బిల్డింగ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. కరస్పాండెంట్ పోకల బాబు, డైరెక్టర్ ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు గారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి రెడ్డి వారి తనయుడు ముక్కా సాయి విశాల్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి బిల్డింగ్ ప్రారంభించారు.

ముక్కా వరలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులు సౌకర్యవంతమైన, ఆధునిక వాతావరణంలో చదువుకోవడం ద్వారా ఉత్తమ ప్రతిభను సాధిస్తారు. శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్యను అందిస్తుంది. పిల్లలు ఇక్కడ ఎటువంటి స్ట్రెస్ లేకుండా నాణ్యమైన విద్యను పొందుతున్నారు ఇది అభినందించదగిన విషయం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో జయప్రకాశ్ ఎన్. డి. ఏ, కూటమి నాయుకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం రూ.2.07 కోట్లు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 19 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను గురువారం తెరిచి లెక్కించారు. గడిచిన 21 రోజులకు రూ. 2,07,22,111/- బంగారం 0.321 గ్రాములు, వెండి 3.047 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ. 500 ( 135 నోట్లు) , రూ.1000 (40 నోట్లు ) రూ. 2000 (4 నోట్లు) అధిక మొత్తం చెల్లని రూపాయిలు 1,15,500/- నోట్లతో పాటు 16 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో యర్రం శెట్టి .భద్రాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది, సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 19 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి గురువారం పైడిపర్రు వాస్తవ్యులు సి.హెచ్ సందీప్ సాయి మణికంఠ కుటుంబ సభ్యులు రూ. 1,12,510/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు దాతను అభినందించి విరాళం బ్రాండును అందజేశారు.



దాతకు బాండును అందజేస్తున్న ఆలయ అధికారి.

## శ్రీవారి సేవలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 19 ద్వారకాతిరుమల .**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ దాసరి శ్రీనివాసులు గురువారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో యర్రం శెట్టి. భద్రాజి స్వామి వారి జ్ఞాపికను అందించారు. అనంతరం ఆయన హుండీలు లెక్కింపుని సందర్శించారు.

## వైయస్ షర్మిలా రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మైనార్టీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం ఫిబ్రవరి 19 (జనసముద్రం న్యూస్)**

ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా జిల్లాకు విచ్చేసిన కాంగ్రెస్ నేత వైయస్ షర్మిల రెడ్డి ను ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.



యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, మైనార్టీ హక్కుల పరిరక్షణలో చురుకుగా పనిచేస్తామని డాక్టర్ మహబూబ్ వలి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, మహిళా అధ్యక్షురాలు షేక్ రెహనా బాను, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, షేక్ అల్తాఫ్, షేక్ ఖాసిం, షేక్ నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ పై దాడి పట్ల ఖండన




**19-02-2026: జనసముద్రం న్యూస్**
**విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ**

విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ రాష్ట్ర స్వయం సేవక్ సంఘం శాఖపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాని బీజేపీ నాయకుడు డా" కాకాని తరుణ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో హింసకు తావు లేదని, హిందూత్వాన్ని కాపాడుతూ, దేశ అభివృద్ధిలో సైతం ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర పోషిస్తుందని వివరించారు. ఆర్ఎస్ఎస్ మీద దాడి అంటే భారతదేశ ఆత్మమీద దాడి చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.

నిందితులని పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 19 ద్వారకాతిరుమల.**



ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును గురువారం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ,ద్వారక తిరుమల మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు తిమ్మాపురంలో లబ్ధిదారుడు తొరపాటి వేణు రూ.90,767/- చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వం నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకుంటోందన్నారు. ఆపద ఉన్నారని తెలిస్తే వారికి నేనున్నానంటూ సహాయం అందిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంటా శ్రీనివాసరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, రాజుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి హేమంత్, క్లస్టర్ ఇంచార్జ్ పాకలపాటి మధు, సీనియర్ నాయకులు గరిమెళ్ళ రాంబాబు, వీరవల్లి ఈశ్వర రావు, బయ్యవరపు శివ, మల్లాది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ప్రతినిధి రమేష్,ఏలూరు, ఫిబ్రవరి 19:-**

రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు.

గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ ఇటీవలే జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి తొలి సభ్యత్వాన్ని స్వయంగా స్వీకరించడం గర్వకారణం అన్నారు. పార్టీ అభివృద్ధి బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, ప్రతి జనసైనికులు, ప్రతి వీర మహిళలు ముందుకు రావాలని ఆయన కోరారు.

**క్రియాశీలక సభ్యత్వం భరోసా - భద్రత**

పార్టీలో కట్టుబడి పని చేస్తూ ఏదైనా అనుకోని ప్రమాదంలో ప్రాణ నష్టం సంభవించిన పక్షంలో, పార్టీ తరపున ఐదు లక్షల ఇన్సూరెన్స్ పాలసీ అందజేయడం జరుగుతుందని రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఇందుకోసం రూ.500 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు.. ఈ నమోదు ప్రక్రియ ఈనెల 26వ తేదీ నుండి మొదలవుతుందన్నారు. గతంలో సభ్యత్వం తీసుకున్న వారు కూడా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. మూడు విభాగాలుగా సభ్యత్వ ప్రక్రియ సాగుతుందన్నారు.. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకే తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మూడు విభాగాలుగా రూపొందించినట్లు అప్పలనాయుడు తెలిపారు..

1. ఉద్యమి - పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసేందుకు




ముందుకొచ్చి సభ్యత్వం స్వీకరించేవారు..

2. సాధక్ - పార్టీ పోరాటానికి బలం చేకూర్చేలా, కొత్తవారిని ప్రేరేపించి నవతరాన్ని పార్టీలోకి ఆహ్వానిస్తూ, సభ్యత్వాలు నమోదు చేయించేవారు.

3. ప్రదాత - పార్టీకి ఆర్థిక సాంకేతిక లేదా మేధోపరమైన సహకారం అందిస్తూ పరోక్షంగా బలోపేతానికి కృషి చేసేవారు..

ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, సామాజిక న్యాయం, పారదర్శక పాలన, యువతకు అవకాశాల కల్పనపై నిలబడి ఉన్నాయని అన్నారు..

ప్రతి నియోజకవర్గంలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించి, రాష్ట్రంలో జనసేనను మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 26వ తేదీ నుండి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు.. దీనిలో భాగంగా 18 ఏళ్ళు నిండిన పవన్ కళ్యాణ్ అభిమానులు,జనసేనపార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన వారిని ఉద్యమ ద్వారా సభ్యత్వంలో చేర్పిస్తామని అప్పలనాయుడు అన్నారు.. జనసేన పార్టీలో ఉన్న ప్రతి క్రియాశీలక వాలంటీర్ సాధక్ గా, సభ్యత




నమోదు చేస్తూ, పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, జనసేన పార్టీ ఏడు సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రదాత పార్టీకి వివిధ మార్గాల ద్వారా అండగా నిలిచేవారని, నాయకత్వం తీసుకుని పార్టీని బలోపేతం చేసే వారిని, గ్రామ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇస్తూ, తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా వివిధ రాష్ట్రాల్లో కూడా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపర్చాలని అన్నారు. జనసేన పార్టీ సభ్యత్వం నమోదు తో పాటు గ్రామ, వార్డు, పట్టణ నగరాల్లో కూడా జనసేన పార్టీని బలోపేతం చేసి జాతీయ పార్టీగా అభివృద్ధి చెందే విధంగా జనసైనికులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, నగర అధ్యక్షుడు వీరంకిపండు, నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, సరిది రాజేష్, రెడ్డిశంకర్, బొండా రాము నాయుడు, బొత్స మధు, కూనిశెట్టి మురళీకృష్ణ, బెజవాడ నాగభూషణం, కొండల ప్రసాద్, జనసేన రవి, వాసా సాయి తదితరులు పాల్గొన్నారు..

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర దుకాణ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 19,**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో చేనేత కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర దుకాణ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రంగం మన సంప్రదాయం, సంస్కృతి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభమని తెలిపారు.

చేనేత కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు రావాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి ఆర్థిక భరోసా కల్పిస్తాయని అన్నారు, చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా కళాకారుల జీవనోపాధి మెరుగుపడటమే కాకుండా, మన సాంప్రదాయ వృత్తులు సజీవంగా నిలుస్తాయని పేర్కొన్నారు, ప్రజాప్రతినిధులు స్వయంగా చేనేత వస్త్రాలను వినియోగించి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

అసెంబ్లీ ఆవరణలో ఇలాంటి దుకాణాల ఏర్పాటు ద్వారా ప్రజల్లో చేనేతపై మరింత అవగాహన పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణతదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు, కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.



## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లోసత్తా చాటిన బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల

**లక్కిరెడ్డిపల్లి,జనసముద్రం ఫిబ్రవరి 19**

కడప జిల్లా, ఖాజీపేట మండలం బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నేడు విడుదలైన జేఈఈ మెయిన్స్ మొదటి ఫలితాల్లో 17 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ చూపించి ఫలితాల్లో మంచి శాతాన్ని సాధించారు. ఈ అద్భుతమైన గెలుపు సాధించిన విద్యార్థులు వరుసగా టాప్ స్కోర్లు: 99.83 వరుణ్ సందేశ్ 99.61 షేక్ మోహమ్మద్ ఫైజాన్ 99.52 ఎం. వెంకట కార్తీక్ 99.28 . కృష్ణ చైతన్య 98.79 భరత్ సాయి 98.31 వెంకట జేష్వాంత్ 98.18 శ్యామ్ 98.10 మోజిత్ 97.79 విజయేశ్వర్ 97.68 ప్రణీత్97.68 ప్రశాంత్ 97.37 భావన 97.30 నాగ సాయి చరణ్ 97.29 నితీష్ 96.72 సిద్ధార్థ 96.43 ఓబుల రెడ్డి 96.00 భార్గవివరుసగా గెలుపు సాధించి బీరం విద్యా సంస్థల పేరును రాయలసీమ,ఆంధ్రప్రదేశ్ కాకుండా భారతదేశం అంతటామారుమ్రోగేలాచేశారు. ఈగెలుపునుపురస్కరించుకొని బీరం విద్యాసంస్థల అధినేత మరియు కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు అయిన బీరం సుబ్బారెడ్డి . చైర్పర్సన్ సరస్వతమ్మ .మాట్లాడుతూ మా విద్యార్థుల



యొక్క గెలుపును మేము ముందుగానే ఊహించడం జరిగిందని ఎందుకంటే బీరం కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ,శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయుల పట్ల మాకున్న విశ్వసనీయత, నమ్మకం అటువంటిదని అన్నారు. మరియు గెలుపు సాధించిన వారు అడ్వాన్స్ లో కూడా ఇంకా మంచి ర్యాంక్స్ సాధించి దేశంలో గొప్ప గొప్ప కళాశాలలో ఐఐటి, ఎన్ఐటి లలో సీట్లు సాధించి విద్యను అభ్యసిస్తారు అన్నారు. వీరే కాకుండా మిగిలిన విద్యార్థులు కూడా మంచి ఫలితాన్ని సాధించడం జరిగిందని వారు ఈ సందర్భంగాతెలియజేశారు.

ఈ విజయోత్సవంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జేఈఈ మెయిన్స్ లో రాయలసీమలోనే అత్యధిక సీట్లు సాధించే ఏకైక కళాశాల బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల అని అది బీరం విద్యార్థులకే సాధ్యమన్నారు.

భవిష్యత్తులో జేఈఈ అంటే బీరం.బీరం అంటే జేఈఈ అనే పేరుచిరస్థాయిగా నిలిచిపోతుందని వారు విద్యార్థులను ప్రశంసించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత. కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ కు ఒక కాలేజీలోనే కాదు పాఠశాల స్థాయి నుండి కూడా విద్యార్థులకు ఐఐటి,యన్ టి పరీక్షలకు బీరం విద్యాసంస్థల్లో ఒక సమగ్రమైన ప్రణాళికతో విద్యార్థుల స్థాయిని బట్టి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందనిఅందువలనవిద్యార్థులకుఇంటర్మీడియట్ జేఈఈ లో సులభతరంగా ర్యాంకులు సాధించడం జరుగుతుందన్నారు. ఐఐటి రంగంలో రాణించిమీగొప్పఆశయాలను,కలలను సార్థకం చేసుకోవాలని ప్రతి విద్యార్థికి బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల మరియు కళాశాల ఒక అద్భుతమైన వేదిక అనిఅన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయ ఫలాలను అందుకోవడం జరిగింది.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి 19**

హిందూధర్మ రక్షణ సమితి చింతలపూడి ఆధ్వర్యంలో , జయ కృష్ణ ఫౌండరీస్ ప్రొప్రైటర్ కొట్టే నారాయణ సహకారంతో చత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.

కొత్త బస్టాండ్ వద్ద నుండి భారీ ర్యాలీగా తరలి వెళ్లి బోసు బొమ్మ సెంటర్ నందు చత్రపతి శివాజీ మహారాజ్ పటానికి పాలాభిషేకం జరిపి ఆ తదుపరి మినీ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కొట్టే జయకృష్ణ చత్రపతి శివాజీ మహారాజ్విగ్రహానికిపూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచార విశ్వనాథ్ మాట్లాడుతూ**

ప్రతి ఒక్క హిందువు చత్రపతి శివాజీ మహారాజ్ లాగా వీరత్వం కలిగి ఉండాలని




ప్రతి ఒక్క తల్లి తమ కుమారులను జిజియా భాయ్ లాగా పెంచాలని. ధర్మాన్ని కాపాడాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ తట్టా



శివ గణేష్ , కొట్టే నారాయణ , చిల్లపల్లి రామ్మోహన్ రావు , తాటి అప్పారావు , నిమ్మగడ్డ దుర్గారావు , కరణం శేఖర్ , మీనేని నరసింహారావు , చేపూరి రమేష్, ఆది హరికృష్ణ, సరిపూడి దుర్గాప్రసాద్, కన్నం భాస్కర్,తంటేపూడివరప్రసాద్. తదితరులుపాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం..

- రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి ప్రస్తుత బడ్జెట్..
- సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యం..
- కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించనుంది..
- బడ్జెట్ పై ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హర్షం..




**జనసముద్రంన్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ ఏలూరు, ఫిబ్రవరి 19:-**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టికి నిదర్శనంగా నిలిచిందని ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు.

గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్ర సాధనకు పూతమివ్వడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని జోడెడ్ల బండిల పరుగులు పెట్టించనుందని కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. మొన్న ఏపీ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ ప్రవేశపెట్టిన 2026-27 కు సంబంధించిన వార్షిక బడ్జెట్ పై సమావేశాన్ని ఏర్పాటు చేసి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విజన్ ను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనితీరుని ఆయన కొనియాడారు. రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి సామాన్యుల అవసరాలను తీర్చేందుకు దోహదం చేస్తుందని ఆయన తెలిపారు.. ఏపీ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంగా నిలవడంతో పాటు వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వనుందని చెప్పారు..

**బడ్జెట్ స్వరూపాన్ని పరిశీలిస్తే..**

2026-27 వార్షిక బడ్జెట్ రూ.3,32,25 కోట్లు కాగా, ఇందులో రెవిన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు అని పేర్కొన్నారు.. మూలధన వ్యయం రూ.53,915 కోట్లు, రెవెన్యూ లోటు రూ.22,0, 02 కోట్లు, కాగా ద్రవ్యలోటు రూ.75,8,68 కోట్లు అన్నారు..

**ఇక బడ్జెట్ కేటాయింపు వివరాలను పరిశీలిస్తే..**

రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6000 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.13,9,34 కోట్లు, రోడ్లు, ఎయిర్పోర్టులకు రూ.13,5,46 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు, సర్దుబాటు నిధికి రూ.1500 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్ కి రూ.1037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4000 కోట్లు, జల్ జీవన్ మిషన్ కు రూ.4000 కోట్లు కేటాయింపులు జరపడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచిందన్నారు..

**2026-27 రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం నీటి భద్రత కేటాయింపుల విషయానికొస్తే..**

మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9906 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.6600 కోట్లు, పోలవరం రూ.6105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలు రూ.260 కోట్లు, పంటల భీమా రూ.250 కోట్లు, పియం కృషి యోజన రూ.190 కోట్ల రూపాయల కేటాయింపులు ఏపీ సీఎం చంద్రబాబు సమర్ధతకు అద్దం పట్టేలా ఉన్నాయని కొనియాడారు..

**సంక్షేమ పథకాలు కార్యక్రమాల కేటాయింపులను పరిశీలిస్తే..**

ఎన్టీఆర్ భరోసా రూ.27,719 కోట్లు, దీపం 2.0 రూ.2601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతు రూ.2320 కోట్లు, స్త్రీ శక్తికి రూ.1420కోట్లు, వీకర్ సెక్షన్లకు, సబ్సిడీ ఉచిత విద్యుత్ రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలకు రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.968 కోట్లు, స్త్రీ శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు, ఉపకార వేతనాలు రూ.3836 కోట్లు, సమగ్ర శిక్షణ రూ.2946 కోట్లు, ఉన్నత విద్య రూ.2566 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రూ.2161 కోట్లు, మనబడి మన భవిష్యత్తు రూ.1500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి రూ.1232 కోట్లు, పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర రూ.654 కోట్లు, యువత క్రీడలు రూ.438 కోట్లు కేటాయింపులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచిందన్నారు..

**శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపుల విషయానికి వస్తే..**

వ్యవసాయ అనుబంధ రంగాలు రూ.13,598 కోట్లు, పంచాయితీరాజ్ రూ.22,942 కోట్లు, మున్సిపల్ శాఖ రూ.14,539 కోట్లు, జల వనరుల శాఖ రూ.18224 కోట్లు, పాఠశాల విద్యాశాఖ రూ.3238 కోట్లు, ధన శాఖ రూ.13,934 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖ రూ.118 కోట్లు, కార్మిక శాఖ రూ.735 కోట్లు, గృహనిర్మాణ శాఖ రూ.6357 కోట్లు, రోడ్లు భవనాల నిర్మాణ శాఖ రూ.986 కోట్లు, హోం శాఖ రూ.9165 కోట్ల కేటాయింపులు ప్రభుత్వ శాఖలను బలోపేతం చేయడంలో కూటమి ప్రభుత్వం చూపుతున్న చొరవను తెలియజేస్తుందని తెలియజేశారు..

అసెంబ్లీకి పట్టుమని పది నిమిషాలు కూడా ఉండకుండా ఇంటి దగ్గర కూర్చుని బడ్జెట్ పై వైసీపీ నాయకులు ప్రేలాపనలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సంకల్పం ఉన్నచోట సాధనకు మార్గం ఉంటుందనే నినాదాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ నిజం చేసిందన్నారు. గత ప్రభుత్వ అసమర్ధ పాలనలో చితికిన రాష్ట్రానికి ఆశాదీపమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సంక్షేమాన్ని నిచ్చెనగ మార్చుకొని ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేలా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ రూపొందించారని ఆయన తెలిపారు. అమరావతి, పోలవరం రెండు కళ్లుగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు, యువకుల నుంచి మహిళల వరకు, రైతుల నుంచి అన్ని వర్గాల ప్రజల వరకు మేలు చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. దేశంలోని పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం శుభ పరిణామం అని చెప్పారు.. మీడియా సమావేశంలో రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు వీరంకి పండు, నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, ఎర్రించి ధర్మేంద్ర, బోండా రాము నాయుడు, బొత్స మధు, కూని శెట్టి మురళి కృష్ణ, కొండల ప్రసాద్, బెజవాడ నాగభూషణం కుమార్, జనసేన రవి, వాసా సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ఏపీ ఆర్ జేసీ విద్యార్థులకు రక్షణ, భద్రత కల్పించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్,, పల్నాడు జిల్లా, ఫిబ్రవరి 19:**

ఆంధ్రప్రదేశ్,పల్నాడు జిల్లా,మాచర్ల మండలం, విజయపురి సౌత్, నాగార్జునసాగర్ (ఏపీఆర్జేసీ) గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులకు రక్షణ, భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్,హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు గురువారం నరసరావుపేట లోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిన్హా ను కలిసి విజ్ఞప్తి చేశారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**

ఫిబ్రవరి 9 2026 న సుమారు రాత్రి 10 గంటల సమయంలో నాగార్జునసాగర్ గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదం రాళ్లతో దాడులు చేసుకోవడం జరిగిందని, ఈ రాళ్లదాడులలో జూనియర్ ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ చదువుతున్న ఎస్టి సుగాలి కులానికి చెందిన విద్యార్థి వెంకటేశ్వర్లు నాయక్ ఎడమ కంటికి బలమైన గాయమైనదని, అతనికి గుంటూరు శంకర్ కంటి వైద్యశాలలో ఆపరేషన్ జరిగిందని, ఇంకా ఆ విద్యార్థికి మూడు ఆపరేషన్లు





చేయాలని డాక్టర్లు చెప్పారని, అలాగే మరి కొంతమంది విద్యార్థులకు గాయాలయ్యాయని, ఈ సంఘటన అంతా పత్రిక లలో రావడం జరిగిందని

ఈవిషయమైది 17-02-2026 న నాగార్జునసాగర్ గురుకుల జూనియర్ కళాశాలకు వెళ్లి సందర్శించి అక్కడున్నటువంటి కాలేజీ ప్రిన్సిపాల్ నూతక్కి సరోజినీని, విద్యార్థులను సంఘటన గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని, వారు చెప్పిన విషయాలను బట్టి మరలా ఆ కళాశాలలో విద్యార్థులు ఏ సమయంలోనైనా దాడులు చేసుకునే అవకాశం ఉందని, విద్యార్థులు మానసికంగా ఇబ్బందులు పడుతూ, భయభ్రాంతులకు గురవతున్నారని, వారికి రక్షణ భద్రత తక్షణం అవసరమని, వారికి రక్షణ భద్రత కల్పించాలని, గతంలో ఎప్పుడూ కూడా ఈ కాలేజీలో ఇలాంటి సంఘటనలు జరగలేదని ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకుల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఎలాంటి సంఘటనలు ఈ కాలేజీలో చోటుచేసుకున్నాయని వారిపై తగు చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ

పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆమెకు వారు అందజేశారు.

ఈ సమస్యపై ఆమె సానుకూలంగా స్పందించి సమస్య తలెత్తకుండా విద్యార్థులకు రక్షణ భద్రత కల్పిస్తామని ఆమె తెలియజేశారు. ఈ విషయాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి, సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ వి.కోటా నాయక్, సిహెచ్ లాజర్ బాబు తదితరులు ఉన్నారు.

# సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

**గోకవరం (జనసముద్రంన్యూస్,) ఫిబ్రవరి 19 :**

మహా శివరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, గోకవరం మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ రమా సత్యనారాయణ స్వామి, శ్రీ ఉమా గోకర్నేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తొలిత ఆయనకు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు.

అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్ని, భక్తులకు వడ్డించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ అన్నసమారాధన కార్యక్రమానికి వంటలు చేసిన అమ్మాజీ అనే మహిళలకు 20 వేలు రూపాయలు





అందించారు.

ఈసందర్భంగాకంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో 15 వేల మందికి, పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వై.రామవరం మండలం పూతికుంట, గురబంధ, రేగడిపాలెం అలాగే రంపచోడవరం మండలం చిన్న గెద్దాడ, గంగవరం మండలం శర్భవరం, పైడి పుట్ట, అలాగే రాజొమ్మగి మండలం కిరాబు, లబ్బర్తి, నెల్లి మెట్ల గ్రామాలలోని శివాలయాల వద్ద 10 వేల మందికి, మొత్తం కలిపి 25 వేల మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలుపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు,కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఈ-రిక్షా పంపిణీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 19 ద్వారకాతిరుమల.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ కి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఈ- రిక్షాను రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ,ద్వారకాతిరుమల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ఈ -రిక్షాను తిమ్మాపురం గ్రామపంచాయతీకి అందించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, మండల




ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, క్లస్టర్ ఇంచార్జ్ పాకలపాటి మధు, సచివాలయం సిబ్బంది, పారిశుద్ధి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ 396వ జయంతి కార్యక్రమం కొయ్యలగూడెం మండలంలో ఘనంగా జరిగాయి



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 19,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బయ్యన్నగూడెం , కన్నాపురం గ్రామంలోని చత్రపతి శివాజీ చిత్రపటం వద్ద జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం, చత్రపతి శివాజీ 396వ జయంతి కార్యక్రమం బయ్యన్నగూడెం , కన్నాపురం గ్రామంలో గురువారం నిర్వహించారు, గ్రామదేవత పతువులమ్మ ఆలయం వద్ద విశ్వహిందూ పరిషత్ సభ్యులు కార్యక్రమం నిర్వహించారు. విదేశీ ముష్కరుల పాలనలతో విఛ్ఛిన్నం అయినా భారత దేశ రాజ్యాలను ఏకం చేసి మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అన్నారు. శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు,బాబురావు , బాలం నరేష్ , కటిక రాధాకృష్ణ , తొంట శ్రీకాంత్ ,భోగరాజు యేసు ,రామారావు ,సత్యనారాయణ ,శ్రీధర్ , సీతారాములు ,గంగాధర్, కన్నాపురం గ్రామంలో మట్టే.శ్రీను , వీరబాబు , కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగదూడల ప్రదర్శన.





**జనసముద్రం న్యూస్ పుల్లల చెరువు,ఫిబ్రవరి 19.**

మండలంలోని కోమరోలు గ్రామపంచాయితిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మేలుజాతి లేగదూడల ప్రదర్శనను గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగదూడల ను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణ హాజరయ్యారు.కృత్రిమ గర్భధారణ గురించి,లింగనిర్ధారిత ఇంజక్షన్ల గురించి రైతులకు వివరించారు.పాల ఉత్పత్తి పెరుగుదల,గేదెలలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి పశువైద్యాధికారి డాక్టర్ నాగుల్‌మీరారైతులకుఅవగాహనకల్పించారు.

పాడిరైతులకు ప్రోత్సాహకంగా గిఫ్ట్ లను అందించారు.

పశువైద్యసిబ్బందిఆదినారాయణ,పశువైద్య సహాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఢిల్లీ/ఏలూరు, ఫిబ్రవరి 19:**



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఏలూరు పార్లమెంటు పరిధిలోని ముస్లిం సోదర, సోదరీమణులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు నియమ నిష్ఠలతో కఠిన ఉపవాసాలు పాటిస్తూ ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు ఫలించాలని, వారి కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండే విధంగా అల్లా దీవెనలు లభించాలని కోరుకుంటున్నట్లు ఎంపీ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. దుష్ట శక్తులను పారద్రోలి, సమాజంలో సుఖ శాంతులు, సౌభ్రాతృత్వం పెంపొందాలని భగవంతుని ప్రార్థించాల్సిందిగా ఎంపీ కోరారు.

# ప్రత్యేక బస్సుల ద్వారా మాచర్ల డిపోకు 8 లక్షల 13వేల రూ.ల ఆదాయం : డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 19;**

మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రాలకు మాచర్ల డిపో నుంచి 36 స్పెషల్ బస్సులను కేటాయించి నడపటం జరిగింది. వీటి ద్వారా డిపోకు 15,16 తేదీలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన సత్రశాల, శ్రీశైలం లాంటి ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడిపినట్లు, వాటి ద్వారా రికార్డు స్థాయిలో అనగా గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం లక్ష రూపాయలు అధికంగా.. మొత్తం ఎనిమిది లక్షల 13వేల రూపాయలు ఆదాయం సమకూరినట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి వెల్లడించారు. ఈ సర్వీసుల ద్వారా కిలోమీటర్ కు సగటున రూ.81.81పై.ల చొప్పున ఆదాయం లభించిందని ఆయన వెల్లడించారు. డిపో ఆదాయం పెంపునకు అంకిత భావంతో పనిచేసి విజయవంతంగా బస్సులను నడిపిన డ్రైవర్లు, కండక్టర్లు మరియు ఇతర సిబ్బందికి ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి లాభాల బాటలో పయనించేలా కృషి చేయాలని డిపో మేనేజర్ వీరాస్వామి కోరారు

# యర్రబాలెం గ్రామంలో కొనసాగుతున్న ఫ్యామిలీ సర్వే

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 19 ;**

కూటమి ప్రభుత్వం ఏపీ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ సర్వే పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గురువారం ప్రారంభమైంది. సర్వే లో భాగంగా ఇంటికొచ్చిన ప్రభుత్వ ఉద్యోగి ఇంటి వివరాలు, ఆధార్ కార్డు వివరాలు పలు విషయాలు అడిగి వాటిని ఓటిపి ద్వారా అప్డేట్ చేయటం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ సహకరించి ఈ ఫ్యామిలీ సర్వే లో పాల్గొని మీ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# దాదాయిపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

( జనసముద్రంన్యూస్ ఫిబ్రవరి 19 టేక్మాల్

మెదక్ జిల్లా టేక్మల్ మండల్ దాదాయపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశ్ పాండే ఆదేశానుసారం శివాజీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముందుగా శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమం నిర్వహించబడగా, పూజ అనంతరం కొబ్బరి కొట్టడం ద్వారా శుభారంభం చేయడం జరిగింది.

ఈ పవిత్ర సందర్భంలో గ్రామ ఉపసర్పంచ్ శోభా సాయిలు గౌడ్ ,వార్డు సభ్యులు బంగారిగల్ల శేఖర్ గౌడ్, బంటు దుర్గేష్, బంగారిగల్ల రాజు గౌడ్, చిల్వేర శేఖర్,గ్రామ పెద్దలు చితరాల లక్ష్మయ్య,



బంగారిగల్ల రాజు, కొడిపల్లి ప్రశాంత్ గౌడ్, నాని, పగిడకుల రాము, సంద్రు గోపాల్, దానయ్యొల్ల గోపాల్, చిప్ప వీరేశం, సంద్రు రాములు, పగిడకుల రాములు, బంగారిగల్ల సురేష్ గౌడ్, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

ధైర్యం, శౌర్యం, స్వరాజ్య సంకల్పానికి ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను స్మరిస్తూ, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావన పెంపొందించేలా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు,మన గ్రామం ఇలాగే ఐక్యంగా అభివృద్ధి దిశగా ముందుకు నడుద్దం

# అచ్చన్నపల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

(జనసముద్రంన్యూస్) ఫిబ్రవరి 19, టేక్మాల్:

మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని అచ్చన్నపల్లి గ్రామంలో మహానుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సాయి గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది.



ఈ సందర్భంగా ముందుగా కొబ్బరికాయ కొట్టి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం గురించి ప్రసంగాలు నిర్వహించారు.

వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ యువతకు ఆదర్శప్రాయుడని, ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. సమాజంలో ఐక్యత, క్రమశిక్షణ, దేశసేవ భావన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

గ్రామంలో దేశభక్తి నినాదాలు మార్మోగగా, వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మోకీల పరిధిలో డ్రగ్స్‌పై దూకుడు నిషేధిత పదార్థంతో యువకుడు పట్టుబడు

## షాద్‌నగర్ ప్రత్యేక దర్యాప్తు బృందంమోకీల పోలీసుల సంయుక్త దాడి

శంకర్ పల్లి,(జనసముద్రంన్యూస్,ఫిబ్రవరి19)

మోకీలపోలీస్‌స్టేషన్‌పరిధిలో నిషేధిత మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దాడులు చేపట్టి ఒక యువకుడిని అరెస్టు చేశారు. షాద్‌నగర్ ప్రత్యేక దర్యాప్తు బృందం మరియు మోకీల పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ చర్యలో 10.18 గ్రాముల ఎమ్.డి.ఎమ్.ఎ అనే నిషేధిత మాదకద్రవ్యం స్వాధీనం చేసుకున్నారు.

గురువారం ఉదయం అందిన నమ్మదగిన సమాచారం మేరకు, ఒక వ్యక్తి అక్రమంగా మాదకద్రవ్యం విక్రయానికి ప్రయత్నిస్తున్నాడని తెలుసుకుని పోలీసులు కొల్లూర్ గేట్‌జన్వాడ గ్రామ పరిసర ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేశారు. ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద నుంచి నిషేధిత మాదకద్రవ్యం మరియు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వ్యక్తి మల్లెవాలే జయ




ఆనంద్ సింగ్ (28)గా గుర్తించారు.అతను ధ్వని నిర్వహణ పనులు చేస్తూ హైదరాబాద్ నగరంలోని కాచిగూడలో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక విచారణలో నిందితుడు ముంబై నగరం నుంచిమాదకద్రవ్యం కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు తెచ్చినట్లు వెల్లడించినట్టు సమాచారం.సరఫరాదారు పరారీలో ఉండగా, అతన్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.

నిందితుడిపై మాదకద్రవ్య నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు



తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు ఇలాంటి చర్యలు మరింతగా చేపడతామని పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# మహాలింగాపురంలో శివాజీ జయంతి ఘనంగా

## రక్తదాన శిబిరం, సేవా కార్యక్రమాలతో యువత ఐక్యత ప్రదర్శన



శంకర్ పల్లి,(జనసముద్రంన్యూస్,ఫిబ్రవరి19)

శంకర్ పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం, శివాజీ విగ్రహానికి ప్రత్యేక పూజలు, సభా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువత తమ సంఘటిత శక్తిని చాటిచెప్పింది.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జీవితం ధైర్యం, స్వాభిమానం, మంచి పరిపాలనకు ప్రతీకగా నిలిచిందని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. రక్తదాన శిబిరం ద్వారా “సేవే మాకు ప్రధానం” అనే సందేశాన్ని యువత సమాజానికి అందించింది.గ్రామ ప్రజలు యువత చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు. శివాజీ జయంతిని పూలమాలలకే పరిమితం చేయకుండా సామాజిక సేవతో అనుసంధానించడం ప్రశంసనీయమని పలువురు తెలిపారు.

ఈ కార్యక్రమం గ్రామంలో యువత ఐక్యతకు, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# జిల్లాలోని కళాశాలలు,పాఠశాలల్లో విద్యార్థులకు ఫోక్సో,అత్యాచార చట్టాల పట్ల అవగాహన కల్పించాలి

## - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,
జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19:

జిల్లాలోని కళాశాలలు, పాఠశాలల్లోని విద్యార్థులకు ఫోక్సో, అత్యాచారాల చట్టాల పట్ల అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వివిధ శాఖల ఆధికారులతో ఎస్పీ భరోసా సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా పోక్సో కేసుల దర్యాప్తు,విచారణలో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు. బాధితులకు సమగ్ర సహాయ సేవలు అందించడం, వైద్య పరీక్షలను వేగవంతం చేయడం, మొత్తం ప్రక్రియను బాలలకు అనుకూలంగా నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

చర్చించారు.ఇటీవలి కాలంలో ప్రేమ పేరుతో ఇంటి నుండి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోక్సో, అత్యాచార చట్టాలు,శిక్షల అమలు,భవిష్యత్ జీవితంపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని అధికారులకు వివరించారు.ముఖ్యంగా పాఠశాలలు,కళాశాలల్లో బాలురకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి కేసులను తగ్గించడమే కాకుండా బాధితులకు త్వరితగతినన్యాయం అందించవచ్చని సమావేశంలో ఎస్పీ సూచించారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి బి.రాజేందర్, డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఆర్ఎంఓ డా.చైతన్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాద్, డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్వర్ణలత, డీఈఓ నాగలక్ష్మి, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్‌లైన్,సఖి,స్వధార్‌సెంటర్లు,ఉమెన్‌హబ్‌ప్రతినిధులు ,భరోసాసెంటర్‌బృందం, ఇతరసంబంధితజిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఆర్ఆర్ఆర్ జన్మదిన వేడుకలు.

## కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిన అభిమానులు

జనసముద్రంన్యూస్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19:

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం సింగభూపాలెంలో సర్పంచ్ కిన్నెర వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి మంత్రి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిమట నాగేశ్వరావు, రాచబంటి బాబు, నల్లగొర్ల గోపాల రావు, నాగరాజు, చిమట వెంకటేష్,పాశంనాగేశ్వరావు,మంచినీళ్లప్రసన్న, మహిళలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు అభిమానులు

# కొల్చారం మండలంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.





మెదక్ జిల్లా, ప్రతినిధి,
ఫిబ్రవరి19( జనసముద్రంన్యూస్):-

కొల్చారం మండలంలోని వరిగుంతం, చిన్న ఘనపూర్, పైతర, అప్పాజీపల్లి వివిధ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరణ చేసి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో విగ్రహ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం గ్రామ నాయకులు కమ్మరి శేఖర్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిగా స్వాభిమానమే ఆయుధంగా ధర్మ రక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచే మహోన్నత నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. కోట్లాది భారతీయులకు స్ఫూర్తి భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన అన్నారు.

చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను ఆయన వీరత్వాన్ని స్మరించుకుంటూ వరిగుంతం గ్రామంలో వీధుల గుండా పెద్ద ఎత్తున ర్యాలీగా వస్తు జై చత్రపతి శివాజీ మహారాజ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరిగుంతం గ్రామం చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజీనామా చేయాలి

## భూక్య రాజేష్ నాయక్ బిజెపి మాజీ మండల అధ్యక్షుడు, సర్వారం సర్పంచ్ అభ్యర్థి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,
జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19:

బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజీనామా చేయాలని బిజెపి సర్వారం పంచాయతీ అభ్యర్థి భూక్య రాజేష్ నాయక్ కోరారు.

ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోఇప్పటివరకుజిల్లా బాడీని నియమించకుండా, జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయకుండా, కార్యకర్తలను పట్టించుకోకపోవడం వలన కార్యకర్తలు తీవ్ర మనోవేదనలో ఉన్నారన్నారు.

మొన్నటి సర్పంచ్ ఎలక్షన్లలో కనీసం అన్ని పంచాయతీలలో అభ్యర్థులను నిలబెట్టకపోవడం. నిలబెట్టిన అభ్యర్థులకు సహకరించకపోవడం, పార్టీ తరఫునకొన్నప్రచారసామాగ్రి కూడా అందించడంలో విఫలమవడం , తర్వాత అయినా దాని పై రివ్యూ చేయలేదన్నారు.

అదేవిధంగా నిన్న జరిగినటువంటి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా జిల్లా అధ్యక్షులు ఎవరికి సమాచారం ఇవ్వకుండా, పార్టీ కార్యకర్తలను నష్టపరిచే విధంగా జెండాలు మోసిన వారిని పక్కకు పెట్టి, కూలీకి వచ్చిన అభ్యర్థులను కనీసం,బిజెపి మెంబర్షిప్ కూడా లేనటువంటి అభ్యర్థులను నిలబెట్టి ఎలక్షన్లకు వెళ్ళి ప్రత్యర్థి పార్టీలకు ఓటు బ్యాంకు చీల్చకుండా వారికి ఇన్ డైరెక్ట్ గా సపోర్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. కనీసం అవగాహన లేని వ్యక్తులకు టికెట్లు ఇచ్చి, పోటీలో నిలబెట్టి, ప్రచారం చేయకపోవడం , ఏ ఒక్క ర్యాలీలు, తీయకపోవడమే కాకుండా, కార్పొరేషన్ కి



మాట్లాడుతున్న సుజాతనగర్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్

సంబంధించి55డివిజన్లోఅభ్యర్థులను నిలబెట్టినానను గర్వంగా చెప్పుకుంటూ స్టేట్ పార్టీ దగ్గర నాయకుల దగ్గర వారి మెప్పు పొందుతూ, ఎన్నికలకు వచ్చినటువంటి పార్టీ “““ ఫండింగ్“““ కూడా పూర్తిస్థాయిలో ఏ ఒక్క అభ్యర్థికి అందకుండా వేరే పార్టీ వాళ్ళు గెలిచే విధంగా వ్యవస్థను కూడా దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు.

అదేవిధంగా రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నాయకులను ఇన్చార్జిలుగావేసివారినికీలుబొమ్మలుగావాడుకున్నార ని,జిల్లా ఇన్చార్జిలుగా తన వర్గానికి చెందిన వ్యక్తులకు ఇచ్చి కనీసం పార్టీ సామాగ్రిని కూడా పూర్తిస్థాయిలో అభ్యర్థులకు ఇచ్చి ప్రచారం చేయించలేకపోయారని దుయ్యబట్టారు.

పార్టీకి సంబంధం లేని వ్యక్తులతో పొత్తులు పెట్టుకొని, చాటుమాటు వ్యవహారాలు చేశారని, కనీసం పోటీ చేస్తున్న అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాకుండా చేశారని,

గతంలో జరిగిన పంచాయతీ ఎలక్షన్లలో కానీ, నిన్న జరిగిన మున్సిపాలిటీ కార్పొరేషన్లలో గాని కనీసం ఒక అభ్యర్థులను కూడా గెలిపించుకోలేక తన బలహీనతను స్పష్టంగా చూపించుకున్నటువంటి వ్యక్తి జిల్లా అధ్యక్షులుగా పనికిరారని, నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తుంది కనీసం డిపాజిట్లు కూడా రానటువంటి పరిస్థితి ఉన్న సందర్భంలో నైతిక బాధ్యత వహిస్తూ, ప్రజాక్షేత్రంలో పోరాడే శక్తి లేనందున, జిల్లా అధ్యక్షులు గా 100% ఫెయిల్యూర్ అయినందున, జిల్లా అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాలని వారు డిమాండ్ చేశారు.

భారతీయజనతాపార్టీకి, కార్యకర్తలకు తీరని అన్యాయం చేసిన జిల్లా అధ్యక్షులు వెంటనే రాజీనామా చేయాలని, ఇప్పటికే కొంతమంది కార్యకర్తలు పార్టీని వీడి వేరే పార్టీలో జాయిన్ కూడా అయ్యారని అన్నారు. కనుక పార్టీలో వ్యతిరేకత , ప్రజల్లో బలహీనత స్పష్టంగా కనబడుతూ ఉందని , జిల్లాలో బిజెపి పార్టీ బలపడాలన్న ,రాబోయే రోజుల్లో గెలవాలన్నా కావాల్సింది ప్రజలలో ఆదరణ ఉన్న వ్యక్తిని జిల్లా అధ్యక్షులుగా గిరిజనలను ఎన్నుకునే విధంగా కృషిచేసి పార్టీని పునర్ నిర్మాణం చేయాల్సిందిగా రాష్ట్ర పార్టీని కోరుతున్నామ కోరుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ అభ్యర్థి జర్పుల భీక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన ఆవుల రాజిరెడ్డి

## - నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఆదర్శం ఆవుల రాజిరెడ్డి.





మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి19.జనసముద్రంన్యూస్,:-

కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లును టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఇంటి యజమాని లత సంతోష్ యాదవులు ఆవుల రాజిరెడ్డి ని ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, చిన్న గణపురం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, అంసాన్ పల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, నాయిని జలాల్ పూర్ సర్పంచ్ దేవి సింగ్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండా కృష్ణ, కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్ నవీన్ మలికేశేకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ వెంకట్, వెంకటేష్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళారి దుర్గేష్ కోట శ్రావణ్, చిన్న రాయన్న వెంకట్ నర్సింలు చిలుక ప్రభాకర్ నాగం రమేష్ కొంగోడు లక్ష్మయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram